

## తెలంగాణలో రెండురోజులు పిడుగుల వానలు..!

**హైదరాబాద్‌-నవభూమి:** తెలంగాణలో రాబోయే రెండురోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం చెప్పింది. సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక నుంచి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు ఉన్న ద్రోణి.. ప్రస్తుతం కొమొరిన్ ప్రాంతం నుంచి ఇంటీరియర్ తమిళనాడు మీదుగా రాయలసీమ వరకు విస్తరించి ఉందని తెలిపింది. ఈ క్రమంలో ఆదివారం ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వానలుపడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.



## 6 గ్యారెంటీలు గాలికొదిలేసి హైడ్రామాలు ఆడుతున్న ప్రభుత్వం : ఎమ్మెల్యే మర్రి



**హైదరాబాద్‌-నవభూమి:** కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని గాలికొదిలేసి హైడ్రామాలు ఆడుతుందని మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వినాయకనగర్ డివిజన్ బండ చెరువు సమీపంలోని, మౌలాలి పరిధిలోని శంకరయ్య కాలనీ, సింహాద్రినగర్, ఎన్ఎండిసి కాలనీ, శివానంద్‌నగర్ కాలని తదితర కాలనీప్రజలు హైడ్రా వల్ల భయాందోళనకు గురవుతున్నట్లు తెలుసుకుని ఆదివారం పలు కాలనీలను పర్యటించి ప్రజలకు భరోసాను కల్పించారు. గత 30 సంవత్సరాల నుంచి ఇండ్ల పర్మిషన్లు , పన్నులు చెల్లించి ఇండ్లు నిర్మాణం చేపట్టుకున్నామని వివిధ కాలనీప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని గాలికి వదిలేసి అనవసరమైన డ్రామాలు ఆడుతూ హైడ్రాతో ప్రజలను భయాభ్రాంతులకు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆరు గ్యారెంటీలు ఆట ఎక్కించి దృష్టి మలచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. ప్రభుత్వం అంటే ప్రజలకోసం ప్రజాసంక్షేమం కోసం పనిచేయాలని, అలా కాకుండా వారిని ఆవేదనకు గురిచేస్తున్నారని తెలిపారు. ప్రజలు భయాందోళనతో నిద్రలేని రాత్రులు గడుపుతూ అనారోగ్యాల పాలవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజలకు అండగా ఉంటానని, ప్రజలు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని వారికి ఎమ్మెల్యే హామి ఇచ్చారు.

## ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాజశేఖర్?

**(1వపేజీ తరువాయి)**స్థానాన్ని జనసేనకు కేటాయించడంతో ఆయన త్యాగం చేయాల్సి వచ్చింది. దానికి ప్రతిఫలంగా ఇప్పుడు ఎమ్మెల్సీ టికెట్ దక్కుతోంది. ఐ.పోలవరం మండలానికి చెందిన రాజశేఖర్.. గతంలో ఆ మండలానికి ఎంపీపీగా, జడ్పీటీసీ సభ్యుడిగా పనిచేశారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు కార్యక్రమాల పర్యవేక్షణ కమిటీ సభ్యుడిగా వ్యవహరించారు. ఇటీవలి ఎన్నికల్లో కాకినాడ గ్రామీణ టికెట్‌ను ఆశించారు. కానీ ఆ స్థానం జనసేనకు కేటాయించడంతో రాజశేఖర్‌కు అవకాశం రాలేదు.

ఇప్పుడు ఆయనకు ఎమ్మెల్సీ టికెట్ ఖాయం అని పార్టీవర్గాల్లో ప్రచారమవుతోంది. ఉమ్మడిగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాపు లేదా ఎస్సీ సామాజికవర్గానికి చెందినవారిని అభ్యర్థిగా ఎంపికచేయాలని తెదేపా భావించింది. మాజీ మంత్రి కేఎస్ జవహర్ సహా పలువురి పేర్లు పరిశీలించింది. ఆ రెండు ఉమ్మడి జిల్లాల్లో సంఖ్యాపరంగా బలమైన కాపు సామాజికవర్గానికి చెందిన రాజశేఖర్‌కు అవకాశమిచ్చే యోచనలో పార్టీ నాయకత్వం ఉందని తెలిసింది.

## తిరుమల లడ్డూలో నెయ్యి కల్తీపై లోతైన విచారణ

**(1వపేజీ తరువాయి)**తితిదే ప్రొక్యూర్‌మెంట్ జీఎం ఇచ్చిన ఫిర్యాదులోని అంశాలను సిట్ బృందం పరిశీలిస్తోంది. తితిదే బోర్డు దగ్గర నుంచి అధికారులు, సిబ్బంది పాత్ర వరకు అన్ని అంశాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఆదివారం ఈవో శ్యామలరావును వారు కలవనున్నారు. ఆయన్ను అడిగి పూర్తి వివరాలు తెలుసుకోనున్నారు.

కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ సభ్యులు పలు ప్రాంతాలకు వెళ్లి విచారణ చేపట్టనున్నారు. దుండిగల్‌లో ఏఆర్ డెయిరీ ఫుడ్స్ సంస్థను పరిశీలించనున్నారు. తమిళనాడుకూ వెళ్లనున్నారు. తిరుమలలో లడ్డూపోటు, విక్రయ కేంద్రాలను మరో బృందం పరిశీలించనుంది. లడ్డూ తయారీ ముడి సరుకులపై ఆరా తీయనున్నారు. తయారీలో పాల్గొంటున్న శ్రీవైష్ణవులను ప్రశ్నించనున్నారు. తితిదే పరిపాలన భవనంలో మరో బృందం విచారణ చేపట్టనుంది. నెయ్యి కొనుగోలు, ఒప్పందాలు పరిశీలించనుంది. దీనికి సంబంధించి తితిదే, ఏఆర్ డెయిరీ మధ్య ఒప్పందాలపై ఆరా తీయనున్నారు.

## రూ. 5 కోట్ల అప్పు చేసి అజ్ఞాతంలోకి వెళ్లిన టీచర్

**అనంతపురం-నవభూమి:** మరో టీచరు అప్పుల బాగోతం వెలుగులోకి వచ్చింది. మొన్న రాప్తాడు జెడ్పీహెచ్ఎస్‌లో బయాలజీ టీచరుగా పని చేస్తున్న రమేష్ కోట్లాది రూపాయలు అప్పులు చేసి ఉడాయించారు.

నిన్న అనంతపురం ఆర్ఎంహెచ్ఎస్ స్కూల్‌లో తెలుగు టీచరు దివాకర్‌నాయుడు చీటీలు, వడ్డీ పేరుతో రూ. 12 కోట్ల దాకా అప్పులు చేసి ఉడాయించారు. చివరకు కోర్టులో లొంగిపోవడంతో సబ్‌జైల్‌కు తరలించారు. తాజాగా రూ. 5 కోట్లకు పైగా అప్పులు చేసి అదృశ్యమైన మరో టీచరు బాగోతం వెలుగు చూసింది.

విడపనకల్లు మండలం హావలిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితం టీచరుగా పని చేస్తున్న కె.బద్రీనాథ్ కోట్లాది రూపాయలు అప్పులు చేశారు. బాధితుల్లో 60 మందికి పైగా విద్యాశాఖలో పని చేస్తున్న టీచర్లు, ఇతర ఉద్యోగులే ఉన్నారు. వీరి వద్దే రూ. 3.5 కోట్ల అప్పులు చేశారు. ఆయన పని చేస్తున్న పాఠశాలలోరూ. 25 లక్షలకు పైగా చెల్లించాల్సి ఉంది.

ఈయన దాదాపు రెండు నెలలుగా అజ్ఞాతంలోకి వెళ్లారు. దీంతో బాధితులు లబోదిబోమంటున్నారు. నమ్మకంగా ఉండటంతో తమ పిల్లల ఉన్నత చదువుల కోసం దాచుకున్న డబ్బును బద్రీనాథ్‌కు ఇచ్చామని కొందరు చెబుతుండగా, తమ పిల్లల పెళ్లిళ్ల కోసం దాచుకున్న సొమ్మును ఇచ్చామని మరికొందరు చెబుతున్నారు. చాలామంది బాధితులు వడ్డీకి ఆశపడి ఇచ్చారు.

**రెండు నెలలుగా రావడం లేదు**

గణితం టీచరు బద్రీనాథ్ దాదాపు రెండు నెలలుగా పాఠశాలకు రావడం లేదు. ఆయన ఎలాంటి అనుమతులు కూడా తీసుకోలేదు. మెడికల్ లీవ్‌లో ఉన్నట్లు కొందరు చెబుతున్నారు. వీఆర్ఎస్ తీసుకుంటాడని మరికొందరు అంటున్నారు. ఆయనైతే నేరుగా నాకు అధికారికంగా ఎలాంటి సమాచారం ఇవ్వలేదు.

## త్వరలోనే ఆర్టీసీలో మూడు వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం : మంత్రి పొన్నం



**హైదరాబాద్‌-నవభూమి:** త్వరలో నోటిఫికేషన్ విడుదల చేసి టీజీ ఆర్టీసీలో మూడు వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్( పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో రీజియన్‌కు కేటాయించిన 35 సూపర్ లగ్జరీ ఎలక్ట్రికల్(బస్సులను సంస్థ వైస్ చైర్మన్, ఎండీ సజ్జనార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి సభలో మంత్రి మాట్లాడారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ సంస్థను లాభాల్లోకి తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నదని తెలిపారు. అందులో భాగంగా డీజిల్ భారాన్ని తగ్గించుకోవడంతోపాటు కాలుష్య రహితం కోసం 2,500 ఎలక్ట్రికల్ బస్సులను కొనుగోలు చేయగా, వెయ్యి బస్సులు అందుబాటులోకి వచ్చాయన్నారు ప్రస్తుతం జంట నగరాల్లో 500బస్సులు నడుస్తున్నాయని, రానున్న రోజుల్లో డీజీల్ బస్సులను పూర్తిగా తొలగిస్తామన్నారు. భవిష్యత్ తరాలను కాలుష్యరహిత వాతవరణం అందించడానికి ఎలక్ట్రికల్ బస్సులను తీసుకు వస్తున్నామని తెలిపారు. దసరాలోగా ఉద్యోగులకు బాండ్ల రూపంలో ఉన్న బకాయిలు చెల్లిస్తామన్నారు. మహా లక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు 92కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకోగా, సంస్థకు రూ.3,200కోట్ల ఆదాయం చేకూరిందన్నారు. గ్రామ సమాఖ్య సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేయిస్తామని తెలిపారు.

## మరో 10 మంది ఎమ్మెల్యేలు రావడం పక్కా.. దానం కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్‌-నవభూమి:** ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో ఫిరాయింపు దారుల పై కేసు ఇంకా నడుస్తూనే ఉంది. పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇప్పటికే బీఆర్ఎస్‌కు దూరంగా ఉంటూ కాంగ్రెస్‌కు మద్దతుగా ఉంటున్నారు. దీంతో వారిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గతంలో అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఎమ్మెల్యేలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ.. స్పీకర్ నుంచి స్పందన లేకపోవడంతో వారు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరారు. దాంతో విచారణ చేపట్టిన హైకోర్టు ఈ మేరకు నిర్ణయాన్ని స్పీకర్‌కు వదిలిపెట్టింది. గడువులోపు స్పీకర్ చర్యలు తీసుకోవాలని, లేదంటే తాము జోక్యం చేసుకోవాల్సి వస్తుందని సూచించింది. దాంతో ఇప్పుడు ఆ అంశం స్పీకర్ చేతిలో ఉండిపోయింది. హైడ్రా కమిషనర్ క్లారిటీ అయితే.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు మొదలయ్యాయి. గత పదేళ్లలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు కొనసాగగా.. ఇప్పుడు అధికారం 'చే'జిక్కడంతో అటు నుంచి ఇటు జంప్ అవుతున్నారు. ఈ క్రమంలో పది మంది ఎమ్మెల్యేల వరకు అఫీషియల్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో వన్ బై వన్ భేటీ అయ్యారు. అయితే వారంతా కాంగ్రెస్ చేరినట్లేనని బీఆర్ఎస్ చెబుతున్నప్పటికీ చేరలేదని కాంగ్రెస్ పార్టీ పెద్దలు అంటున్నారు. సరే.. టెక్నికల్‌గా ఏది ఏమైనప్పటికీ వారంతా మాత్రం ప్రస్తుతం కాంగ్రెస్‌తోనే ఉండిపోయారనేది వాస్తవం. ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశాన్ని హైకోర్టు సీరియస్‌గా తీసుకుంది. వారి పట్ల చర్యల కోసం అసెంబ్లీ స్పీకర్‌కు ఆదేశాలిచ్చింది. దీంతో వారి విషయంలో ఎప్పుడు ఏం జరుగుతుందో కూడా తెలియకుండా ఉంది. ఒకవేళ అనర్హత వేటు పడితే ఆ పది సీట్లలోనూ ఉప ఎన్నికలు తప్పవు. ఇటు బీఆర్ఎస్ నేతలు కూడా అదే చెబుతున్నారు. తప్పకుండా ఆయా నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు వస్తాయని అంటున్నారు. ఈ వివాదంతో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరాలని గతంలో ఆసక్తి చూపిన వారంతా కాస్త వెనక్కి తగ్గారు. దాంతో కాంగ్రెస్ పార్టీలోకి వలసలు ఆగిపోయాయి. ఈ వలసలపై తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వాస్తవానికి దానం కూడా బీఆర్ఎస్ బీ ఫామ్ పైనే గెలిచి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. ఆయనపై కూడా ఫిరాయింపుల కేసు నడుస్తోంది. ఈ క్రమంలో ఆయన చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. తమపై హైకోర్టులో కేసు నడుస్తుండడంతో దానిని బూచీగా చూపి కాంగ్రెస్‌లోకి రావాలనుకుంటున్న వారిని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు వారిని రాకుండా అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కాస్త ఆలస్యమైన వారి చేరిక పక్కా అని వ్యాఖ్యలు చేశారు.

## హైడ్రాకు విరామం

**(1వపేజీ తరువాయి)** భవనాన్ని కూల్చివేయడంపై తీవ్రంగా స్పందించింది. స్వయంగా లేదా వర్చువల్‌గా హైడ్రా కమిషనర్, అమీన్‌పూర్ తహసీల్దార్ విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. ఇది కూడా హైడ్రా పునరాలోచనకు ఓ కారణంగా తెలుస్తోంది. వాస్తవానికి, జులై 19వ తేదీన ఏర్పాటైన హైడ్రా తొలి నుంచి దూకుడుగానే ఉంది. చెరువులు, పార్కుల్లోని నివాసేతర నిర్మాణాల కూల్చివేత చేపట్టగా మొదట్లో ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చింది.

అయితే పేదలు నివాసం ఉంటున్న షెడ్లు, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసిన నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను కూల్చివేయడం మొదలు కావటంతో ప్రతికూల వాతావరణం నెలకొంది. నిజాంపేటలోని మల్లంపేట కత్వ చెరువు, అమీన్‌పూర్‌లోని ప్రభుత్వ స్థలంలో విల్లాల కూల్చివేతపై విమర్శలు వ్యక్తమయ్యాయి. కత్వ చెరువులో నిబంధనలకు విరుద్ధంగా స్థానిక సంస్థ అనుమతులివ్వగా.. కొన్ని విల్లాల విక్రయం అనంతరం పర్మిషన్లు రద్దు చేశారు. తెలిసీ తెలియక విల్లాలు కొన్న వారిలో ఎక్కువ మంది మధ్య తరగతి, ఎగువ మధ్య తరగతికి చెందిన వారే. అమీన్‌పూర్‌లోని ప్రభుత్వ స్థలంలో నిర్మించిన 25 విల్లాలను హైడ్రా నేలమట్టం చేసింది. ఇక్కడ కూడా సర్కారు భూమిలో మునిసిపాలిటీ అనుమతులు ఇవ్వగా.. రెవెన్యూ విభాగం సూచనతో అనంతరం రద్దు చేశారు. అందుకే నిర్మాణాలను కూల్చివేసినట్టు అధికారులు చెబుతున్నారు. అయితే, నిర్మాణాలు చేపట్టి విక్రయించిన వాళ్లు, అనుమతులు ఇచ్చిన అధికారులు ఆర్థిక ప్రయోజనం పొందగా.. కొనుగోలు చేసిన వారు బాధితులుగా మిగిలిపోయారు.

సున్నం చెరువు వద్ద ఆక్రమణల తొలగింపు క్రమంలోనూ హైడ్రా తీరు చర్చనీయాంశంగా మారింది. మంచినీటి వ్యాపారం చేసే ఓ వ్యక్తి కూలీల కోసం నిర్మించిన షెడ్లు తొలగించామని హైడ్రా చెబుతున్నా.. కూల్చివేతల అనంతరం, పిల్లాపాపలున్న ఆ కుటుంబాలు ఎక్కడ తలదాచుకుంటాయన్న విషయాన్ని అధికారులు పట్టించుకోలేదు. కూకట్‌పల్లిలోని చెరువు వద్ద నిర్మించిన షెడ్లను వాటిలో ప్రింటింగ్, క్యాటరింగ్ యంత్రాలుండగానే కూల్చడంపైనా విమర్శలు వ్యక్తమయ్యాయి. బాధిత కుటుంబాలు రోదిస్తున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. మరోవైపు, మూసీ తీర ప్రాంతంలో ఇళ్లకు మార్కింగ్ చేసిన రెవెన్యూ, ఇతర విభాగాల అధికారులు.. హైడ్రా కూల్చివేతలు చేపట్టనుందని, త్వరగా ఖాళీ చేయాలని ఇళ్లలో నివాసం ఉంటున్న వారికి సూచించారు. దీంతో, హైడ్రా బుల్డోజర్లు ఎప్పుడు వస్తాయో అన్న ఆందోళన బాధిత కుటుంబాల్లో కనిపిస్తోంది. కంటిమీద కునుకు లేకుం డా గడుపుతున్నామని పలువురు వాపోతున్నారు.

**ఉన్నత స్థాయి ఆదేశాల నేపథ్యంలో..**

తాజా పరిణామాల నేపథ్యంలో స్పీడ్ తగ్గించాలని హైడ్రాకు ఉన్నతస్థాయి నుంచి ఆదేశాలు అందినట్టు తెలిసింది. ఫలితంగా.. రెండు, మూడు వారాలపాటు హైడ్రా కూల్చివేతలు ఉండకపోవచ్చని సమాచారం. ఆ తర్వాత కూడా నివాసేతర ఆక్రమణల తొలగింపునకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులు భావిస్తున్నారు. వీలైనంత వరకూ నివాస భవనాల జోలికి వెళ్లకుండా ఉండాలనుకున్నట్టు తెలిసింది. తప్పదనుకుంటే న్యాయ సలహాలు తీసుకున్న తరువాతే ముందుకు సాగాలని నిర్ణయించుకున్నట్టు సమాచారం.

## ఎమ్మెల్యేపై సీఎం ఫైర్

తిరిగినట్లుగా ఫిర్యాదులు ఉన్నాయి. అదేవిధంగా కొలికపూడి వరుసగా చేస్తున్న ట్వీట్లను కూడా పార్టీ అధినాయకత్వం సీరియస్ గా పరిగణిస్తోంది. తుఫాను ముందు ప్రశాంతత ఉందంటూ పార్టీని బ్లాక్మెయిల్ చేసే విధంగానే పోస్టింగ్స్ ఉన్నాయని పార్టీ నేతలు సీరియస్ అవుతున్నారు.

**మరొకరికి బాధ్యతలు**

సొంత పార్టీ నుంచి వ్యతిరేకత వస్తున్న క్రమంలో చంద్రబాబు తిరువూరు ఎమ్మెల్యేను పక్కనపెట్టి మరొకరికి బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించినట్టు తెలుస్తుంది. తిరువూరు బాధ్యతలను మైలవరం ఎమ్మెల్యే వసంతకు అప్పగించారని పార్టీ నేతల సమాచారం. దీంతో సిట్టింగ్ ఎమ్మెల్యే ఉన్న మరో ఎమ్మెల్యేకు నియోజకవర్గ బాధ్యతలు ఇవ్వడం ద్వారా కొలికపూడిని తప్పించాలని చంద్రబాబు నిర్ణయించినట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. అదేవిధంగా ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ఇప్పటివరకు కొలికపూడి వ్యవహార శైలి పైన చంద్రబాబు నివేదిక కోరినట్లు సమాచారం. ఇప్పుడు కొలికపూడి ఏ విధంగా స్పందిస్తారు.. ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయి అనేది ఆసక్తికరంగా మారుతోంది.

ఇదిలా ఉంటే, తిరువూరు నియోజకవర్గ ఇంఛార్జ్‌గా మైలవరం ఎమ్మెల్యే వసంతకు బాధ్యతలు అప్పజెప్పారంటూ వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న వార్తలో నిజం లేదని వసంత కృష్ణప్రసాద్ తేల్చేశారు. అలాంటి వార్తలను ఎవరూ నమ్మొద్దని ఆయన స్పష్టం చేశారు.

## కొత్త మద్యం దుకాణాల ఫీజులు

**బ్రాండెడ్ మద్యం అమ్మకాలు:** ఇదే సమయంలో చీప్ లిక్కర్ క్వార్టర్ సీసా ధరలు తెలంగాణలో రూ.140, కర్ణాటకలో రూ.80, తమిళనాడులో రూ.90, ఒడిశాలో రూ.90గా ఉన్నందున వాటి సగటును పరిగణనలోకి తీసుకుని ఏపీలో క్వార్టర్ రూ.99గా ఉండాలని నిర్ణయించింది. గత ప్రభుత్వంలో కొత్తగా పుట్టుకొచ్చిన బ్రాండ్లను తొలగించి, వాటి స్థానంలో గతంలో ఉన్న పాపులర్ బ్రాండ్లను ప్రవేశపెట్టనుంది. సాధారణ లిక్కర్ షాపులతో పాటు కేవలం ప్రీమియం రకం మద్యం బ్రాండ్లు దొరికే ఎలైట్ షాపులకూ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. రాష్ట్రవ్యాప్తంగా 12 ఎలైట్ షాపుల ప్రారంభానికి అనుమతివ్వనుంది.

**లైసెన్సు ఫీజులు**

మద్యం దుకాణాలకు సంబంధించి ప్రైవేటు వ్యక్తులకు లైసెన్సులు ఇవ్వనున్నారు. ఇప్పటివరకు ఉన్న దుకాణాలను రద్దుచేస్తూ ఆర్డినెన్స్ జారీ చేశారు. నోటిఫికేషన్ విడుదల అనంతరం దరఖాస్తులను ఆహ్వానిం చనున్నారు. దరఖాస్తు ఫీజు రూ.2 లక్షలు ఉంటుంది. ఆ మొత్తాన్ని తిరిగి ఇచ్చే అవకాశం లేదు. అదేవిధంగా ఒకరు ఎన్ని దుకాణాలకైనా దరఖాస్తు చేసుకోవచ్చు. జనాభా ప్రాతిపదికన వైన్‌షాపులను నాలుగు కేటగిరీలుగా విభజించారు.

## భూగర్భ మెట్రోకు గ్రీన్‌సిగ్నల్

**(1వపేజీ తరువాయి)** కొత్తగా నిర్మించనున్న ఫ్యూచర్ సిటీకీ సైతం మెట్రో సేవలు అందుబాటులోకి రానున్నాయని ఆయన వెల్లడించారు.

హైదరాబాద్ మెట్రో రెండో దశ పనుల్లో భాగంగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో అలైన్‌మెంట్ మారుస్తూ కాంగ్రెస్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఆరాంఘర్-బెంగళూరు హైవే, కొత్త హైకోర్టు మీదుగా విమానాశ్రయానికి నూతన లైన్ ఖరారు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీనిలో భాగంగా నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకూ(కారిడార్-4) 36.6 కి.మీ. మేర నూతన లైన్ నిర్మాణానికి పచ్చా జెండా ఊపింది. అలాగే శంషాబాద్ విమానాశ్రయం కారిడార్‌లో సుమారు 1.6కి.మీ. మేర భూగర్భ మెట్రో మార్గానికి సైతం ఆమోదం తెలిపింది. మరోవైపు రూ.8వేల కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసే ఫ్యూచర్ సిటీకి మెట్రో సేవలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ఎస్ రెడ్డి వెల్లడించారు. వీటికి సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి.

## త్వరలో రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

**(1వపేజీ తరువాయి)**తేవాలి. ప్రభుత్వంలోని అన్ని శాఖలకంటే రెవెన్యూ శాఖ ప్రత్యేకమైనది. అన్ని సందర్భాల్లో రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక పాత్ర పోషిస్తారు. రాష్ట్రంలో మొత్తం 972 మంది తహశీల్దార్లు ఉన్నారు.. గ్రామ, మండల స్థాయిలో ఉండే సమస్యలు, ప్రత్యక్షంగా పరోక్షంగా మీరు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేశాం. రెవెన్యూ చట్టాల సవరణకు.. క్షేత్రస్థాయిలో ఉండే సమస్యలపై మీరు ఇచ్చే సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుంటాం" అని పొంగులేటి తెలిపారు.

## ఆర్టీసీలో త్వరలో 3 వేల ఉద్యోగాలు

**(1వపేజీ తరువాయి)**నియామకాలపై దృష్టి పెడతామని చెప్పారు. "విద్యుత్ బస్సుల కొనుగోలుకు జేబీఎం సంస్థతో ఆర్టీసీ ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ విద్యుత్ బస్సు సర్వీసులను నడపాలన్నదే మా ఆలోచన. కాలుష్యాన్ని తగ్గించేందుకు హైదరాబాద్ రింగ్ రోడ్డు లోపల డీజిల్‌తో నడిచే బస్సు ఒక్కటి కూడా ఉండకుండా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ప్రజాపాలన ఏర్పడిన తర్వాత విప్లవాత్మక మార్పులు చేస్తూ ఆర్టీసీని దినదినాభివృద్ధి చేస్తున్నాం" అని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## పురుషోత్తంరెడ్డి కన్నుమూత

**(1వపేజీ తరువాయి)**రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న పురుషోత్తం రెడ్డి ఆదివారం తుది శ్వాస విడిచారు.

హైదరాబాద్‌లోని మహాప్రస్థానం శ్మశాన వాటికలో ఆదివారం పురుషోత్తం రెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు. విషయం తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ నేతలు పురుషోత్తం రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి మరికొద్ది సేపట్లో ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

**విషాదంలో తాటిపాముల..**ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వస్థలం ప్రస్తుత సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలోని తాటిపాముల. పురుషోత్తంరెడ్డి మరణంతో గ్రామంలో విషాదం నెలకొంది. పురుషోత్తంరెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించేందుకు పలువురు గ్రామస్తులు హైదరాబాద్ కు వస్తున్నారు.

## రాజకీయాలకు రాం రాం!

**(1వపేజీ తరువాయి)**లక్షలాది మంది ప్రేక్షకులు, అభిమానులు టికెట్లు కొంటున్నారని చెప్పారు. ఇంతమందిని కలుస్తున్నందుకు తనకు చాలా ఆనందంగా ఉందని జూనియర్ ఎన్టీఆర్ పేర్కొన్నారు. జూనియర్ ఎన్టీఆర్ మళ్లీ రాజకీయాల్లోకి రావాలని అభిమానులు కోరుతున్న వేళ ఓ సినిమా కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.కాగా జూనియర్ ఎన్టీఆర్ 2009 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున ప్రచారం చేశారు. ఆ తర్వాత నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ప్రస్తుతం సినిమాలపైనే తాను దృష్టిపెట్టానని పలు సినిమా కార్యక్రమాల్లో ఆయన స్పష్టం చేశారు. కానీ 2019 ఎన్నికల్లో ఏపీలో టీడీపీ ఓటమి పాలుకావడంతో జూనియర్ ఎన్టీఆర్ మళ్లీ రాజకీయాల్లోకి రావాలని అభిమానులు కోరుకున్నారు. టీడీఎఅధినేత చంద్రబాబు సభల్లోనూ అభిమానులు జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తావన చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలిచి చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తోంది. ఈ క్రమంలో జూనియర్ ఎన్టీఆర్ తన మనసులోని మాటను బయటకు చెప్పారు.

## తమిళనాట డిప్యూటీ సీఎంగా ఉదయనిధి


**(1వపేజీ తరువాయి)**చేసిన వారిలో ఉన్నారు.

గోవి చెళియన్, ఎస్ఎం నాజర్, ఆర్.రాజేంద్రన్‌లు కూడా మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. సెంథిల్‌కు విద్యుత్, ఎక్సైజ్ శాఖ, చెళియన్‌కు విద్యాశాఖ, నాజర్‌కు మైనార్టీ వ్యవహారాలు, రాజేంద్రన్‌కు పర్యటక శాఖలను కేటాయించారు. పునర్వ్యవస్థీకరణ సాధారణమైనదే అయినప్పటికీ.. ఈసారి ఉదయనిధికి డిప్యూటీ సీఎంగా బాధ్యతలు అప్పగించడంతో ప్రాధాన్యం సంతరించుకుంది.

ఇప్పటికే రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్న ఉదయనిధి ఆదివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మళ్లీ ప్రమాణం చేయలేదు. ప్రమాణ స్వీకారోత్సవానికి బయలుదేరేముందు మీడియాతో మాట్లాడిన ఆయన.. ఉపముఖ్యమంత్రి అనేది తనకు పదవి కాదని, ఓ పెద్ద బాధ్యతని అన్నారు. మరోవైపు ఉదయనిధికి డిప్యూటీ సీఎం బాధ్యతలు అప్పగించడంపై విపక్షాలు విమర్శలు గుప్పించాయి.

విపక్షాల విమర్శలు..జూనియర్ స్టాలిన్‌ను 'యువరాజు'గా అభివర్ణించిన అన్నాడీఎంకే.. 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు డీఎంకే పతనానికి ఇదో సూచిక అని విమర్శించింది. తమ కుటుంబం నుంచి ఎవరూ పార్టీలోకి రారంటూ 2021 ఎన్నికలకు ముందు స్టాలిన్ చెప్పారని గుర్తుచేసింది. ప్రజాస్వామ్యం పేరుతో కుటుంబ పాలన కొనసాగుతోందని, రాష్ట్రానికి ఇదో చీకటి రోజు అని విమర్శలు గుప్పించింది. కుటుంబ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తోందంటూ భాజపా కూడా విమర్శలు గుప్పించింది. కూటమిలో ఇతర పార్టీలు ఉన్నప్పటికీ.. వాటికి ప్రాధాన్యం కల్పించడం లేదని విమర్శించింది.నవంబర్ 27, 1977లో జన్మించిన ఉదయనిధి స్టాలిన్.. డిగ్రీ పూర్తయిన తర్వాత సినిమా రంగంలో అడుగుపెట్టారు. ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్, నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. డీఎంకే తమిళ వార్తాపత్రిక 'మురసోలీ' బాధ్యతలు చూశారు. కొంతకాలానికి పార్టీ కార్యక్రమాలు చూసుకోవడం మొదలుపెట్టారు.2019లో డీఎంకే యువజన విభాగం కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేస్తూ అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 2021 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రచారానికి మరింత పదును పెంచిన ఆయన.. కేంద్రంపై విమర్శలు గుప్పించారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3
హైదరాబాద్
సోమవారం
30। సెప్టెంబర్। 2024



## దివ్యాంగ పిల్లల సమస్యలపై న్యాయ వ్యవస్థ దృష్టి పెట్టాలి : సీజేఐ డీవై చంద్రచూడ్

**న్యూఢిల్లీ- నవభూమి:** పోలీస్‌స్టేషన్ల నుంచి కోర్టుల వరకు న్యాయ వ్యవస్థ మొత్తం దివ్యాంగ పిల్లల సమస్యలను అర్థం చేసుకోవడం, పరిష్కారంపై దృష్టి సారించాలని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ అన్నారు. చైల్డ్ ప్రొటెక్షన్‌పై తొమ్మిదో జాతీయ వార్షిక స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో సీజేఐ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు శారీరక సవాళ్లతో పాటు, సమాజంలో ప్రబలంగా ఉన్న పక్షపాతం, మూస పద్ధతులు, అపోహలను ఎదుర్కోవాల్సి ఉందన్నారు. దివ్యాంగ పిల్ల సమస్యలను న్యాయవ్యవస్థ




అర్థం చేసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ల నుంచి కోర్టుల వరకు న్యాయ వ్యవస్థ ఈ పిల్లల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించేలా చూడాలన్నారు.
సమస్యల పరిష్కారానికి 'రెస్టొరేటివ్ జస్టిస్ విధానం' ప్రవేశపెట్టడం ఓ మార్గమన్నారు. న్యాయ సమస్యలను ఎదుర్కొంటున్న పిల్లలకు కౌన్సెలింగ్ ఇవ్వడం, చదువు చెప్పడం, వృత్తి శిక్షణ ఇవ్వడం వంటి చర్యలు తీసుకోవాలని జువెనల్ జస్టిస్ చట్టం చెబుతుందన్నారు. దివ్యాంగ పిల్లలు అభివృద్ధి కోసం ఆయా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దివ్యాంగ పిల్లల గురించి మాట్లాడే సమయంలో ఇంటర్ సెక్షనాలిటీ భావనను తోసిపుచ్చలేమన్నారు. లింగం, కులం, జాతి, సామాజిక ఆర్థిక హోదావంటి గుర్తింపునకు వైకల్యం అడ్డుగీత గీస్తున్న ఆయన.. దాంతో దివ్యాంగ పిల్లలు మరింత వివక్ష ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

## అక్టోబర్ 2న కొత్త రాజకీయ పార్టీ ప్రారంభం: ప్రశాంత్ కిషోర్



**న్యూఢిల్లీ-నవభూమి:** రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక ప్రకటన చేశారు. అక్టోబర్ 2న బీహార్‌లో కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించనున్నట్లు తెలిపారు. పార్టీ పేరు, నాయకత్వంతో సహా అన్ని వివరాలు ఆ రోజు వెల్లడిస్తానని చెప్పారు. 'జన సురాజ్' పేరుతో బీహార్‌లో పాదయాత్ర చేస్తున్న ప్రశాంత్ కిషోర్ ఆదివారం మీడియాతో మాట్లాడారు. ' అక్టోబరు 2న కొత్త పార్టీ 'జన సూరజ్'తోపాటు నాయకత్వ ప్రకటన గురించి మీరు తెలుసుకుంటారు. నేను నాయకుడిని కాదు. నాయకుడు కావాలని ఎప్పుడూ ఆశించలేదు. అక్టోబర్ 2న ఏర్పాటవుతున్న ఈ పార్టీకి నేనెప్పుడూ నాయకుడిగా ఉండను. ప్రజలు నాయకత్వ పాత్ర పోషించాల్సిన సమయం ఇది' అని అన్నారు.కాగా, 2022 అక్టోబర్ 2న చేపట్టిన 'జన సూరాజ్' పాద యాత్ర మొదటి దశలో భాగంగా బీహార్‌లో 60 శాతం ప్రాంతాలను పూర్తి చేసినట్లు ప్రశాంత్ కిషోర్ తెలిపారు. ఈ యాత్రకు నిర్ణీత రోజులు లేదా కిలోమీటర్ల సంఖ్య లేద న్నారు. ప్రధానంగా మూడు ఉద్దేశాలు నెరవేర్చడం కోసం బీహార్‌లోని ప్రతి మూలకు వెళ్లాలన్నది తన లక్ష్యమని చెప్పారు.మరోవైపు కొత్త పార్టీ ఏర్పాటు తర్వాత కూడా తన పాదయాత్ర ఆగదని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. మరో ఏడాది లేదా రెండేళ్ల వరకు ఇది కొనసాగుతుందని స్పష్టం చేశారు. బీహార్ సవాళ్లకు పరిష్కారాలతో రెండో దశ యాత్ర ప్రణాళికను 2025 ఫిబ్రవరి లేదా మార్చిలో వెల్లడిస్తానని అన్నారు.

## రైలు పట్టాలపై కాంక్రీట్ పిల్లర్.. పోలీసుల అదుపులో బాలుడు



**న్యూఢిల్లీ-నవభూమి:** రైళ్లను ప్రమాదాలకు గురి చేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. రైలు పట్టాలపై కాంక్రీట్ పిల్లర్‌ను ఉంచారు. గమనించిన లోకోపైలట్ ఎమర్జెన్సీ బ్రేకులు వేసి రైలును నిలిపివేశాడు. అక్కడకు చేరుకున్న ఆర్పీఎఫ్, పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేపట్టారు. రైలు పట్టాలపై పిల్లర్ ఉంచిన 16 ఏళ్ల బాలుడ్ని అదుపులోకి తీసుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని మహోబ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం మధ్యాహ్నం బందా - మహోబా మార్గంలోని రైల్వే ట్రాక్‌పై ఫెన్సింగ్ పిల్లర్ ఉన్నది. గమనించిన ప్యాసింజర్ రైలు లోకోపైలట్ ఎమర్జెన్సీ బ్రేకులు వేసి రైలును నిలిపివేశాడు. స్టేషన్ మాస్టర్‌కు సమాచారం ఇచ్చాడు.
కాగా, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్), పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆ పిల్లర్‌ను రైలు పట్టాల పైనుంచి తొలగించారు. ఆ మార్గంలో రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు. 16 ఏళ్ల బాలుడ్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. పిల్లర్‌ను రైలు పట్టాలపై తాను ఉంచినట్లు ఆ మైనర్ ఒప్పుకున్నాడని పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.మరోవైపు శనివారం బల్లియా జిల్లాలో కూడా ఇలాంటి తరహా సంఘటన జరిగింది. బైరియా ప్రాంతంలో రైల్వే ట్రాక్‌పై ఉంచిన రాయిని రైలు ఇంజిన్ ఢీకొట్టింది. రాయిని గమనించిన లోకో పైలట్ అత్యవసర బ్రేకులు వేయడంతో ఎలాంటి నష్టం జరుగలేదని రైల్వే అధికారి వెల్లడించారు.

## సీఎంగా సిద్ధూ లేకున్నా సర్కార్ నడుస్తుంది.. కాంగ్రెస్‌ను దెబ్బ తీయడమే బీజేపీ ఉద్దేశం: ఖర్గే

**బెంగళూరు:నవభూమి:** కర్ణాటక ముఖ్యమంత్రి పదవిలో సిద్ధరామయ్య




ఉన్నా, లేకున్నా కాంగ్రెస్ (ప్రభుత్వం) కొనసాగుతుందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) కేసులో సిద్ధూ తన పదవికి రాజీనామా చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ కేసులో సిద్ధూపై ఆరోపణలు ఇప్పటి వరకు రుజువు కాలేదన్నారు.
గోద్రా సంఘటన జరిగినపుడు గుజరాత్ సీఎం పదవికి నరేంద్ర మోదీ రాజీనామా చేశారా? అని ప్రశ్నించారు. అదే సమయంలో అమిత్ షాపై అనేక కేసులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. పరువు, ప్రతిష్ఠలను దెబ్బ తీయడం కోసం ఓ వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయవద్దని హితవు పలికారు. వారి (బీజేపీ) ఉద్దేశం కాంగ్రెస్‌ను దెబ్బ తీయడమే కానీ, ఓ వ్యక్తి కాదని చెప్పారు.కేవలం కాంగ్రెస్‌ను నాశనం చేయడం కోసం, దాని ఓటు బ్యాంకును దెబ్బ తీయడం కోసం బీజేపీ కుట్ర పన్నిందని ఆరోపించారు. చట్టాన్ని తన పనిని తాను చేయనివ్వండన్నారు. సమయం వచ్చినపుడు తాము పరిశీలిస్తామన్నారు. ఇప్పటి వరకు సిద్ధరామయ్యకు వ్యతిరేకంగా ఏమీ లేదని చెప్పారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొందరు పారిశ్రామికవేత్తలు చెల్లించాల్సిన రూ.16 లక్షల కోట్ల రుణాలను రద్దు చేసిందని, దానితో పోల్చితే ముడా కుంభకోణం చాలా చిన్న విషయమని చెప్పారు.సిద్ధరామయ్య పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నందువల్ల ఆయనకు తాము అండగా ఉంటామని తెలిపారు.

## జనవరిలో కుంభమేళా.. 992 ప్రత్యేక రైళ్లను నడపనున్న భారతీయ రైల్వే..!




**న్యూఢిల్లీ-నవభూమి:** కుంభమేళా కోసం పెద్ద సంఖ్యలో ప్రత్యేక రైళ్లను నడిపేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. కుంభమేళా సందర్భంగా 992 ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు సీనియర్ రైల్వే అధికారి ఒకరు తెలిపారు. వచ్చే ఏడాది జనవరిలో ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా జరుగనున్నది. ప్రత్యేక రైళ్లను నడపడంతో పాటు వివిధ మౌలిక సదుపాయాలు, ప్రయాణికులకు సౌకర్యాల కల్పన కోసం మంత్రిత్వశాఖ రూ.933 కోట్లను సైతం కేటాయించింది. ప్రస్తుతం రైల్వే ట్రాక్ డబ్లింగ్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. కుంభమేళా కోసం ప్రయాగ్‌రాజ్ డివిజన్, పరిసర ప్రాంతాల్లోనూ రైళ్ల రాకపోకలు సాఫీగా సాగేందుకు రూ.3,700 కోట్లతో రైల్వే ట్రాక్ డబ్లింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.
జనవరి 12 నుంచి ప్రారంభమయ్యే కుంభమేళా సందర్భంగా భారీ సంఖ్యలో భక్తుల రద్దీని ఎదుర్కొనేందుకు ఏర్పాట్లను సమీక్షించేందుకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో పాటు రవనీత్ సింగ్ బిట్టు, వీ సోమన్న సమావేశాలు నిర్వహించారు. సన్నాహాలను పరిశీలించేందుకు ఉత్తర రైల్వే, ఉత్తర మధ్య రైల్వే, ఈశాన్య రైల్వే జోన్లకు చెందిన జనరల్ మేనేజర్లు సహా సీనియర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. కుంభమేళాకు 30 నుంచి 50కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా. వివిధ నగరాల నుంచి ప్రయాగ్‌రాజ్‌కు 6,580 సాధారణ రైళ్లతో పాటు 992 ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వే మంత్రిత్వ శాఖ యోచిస్తోంది. సీనియర్ రైల్వే అధికారి మాట్లాడుతూ 2019లో జరిగిన కుంభమేళాకు 24 కోట్ల మందికిపైగా ప్రజలు హాజరయ్యారని తెలిపారు. ఆ సమయంలో 5వేల సాధారణ, అదనంగా 694 ప్రత్యేక రైళ్లను నడిపించినట్లు తెలిపారు.ప్రస్తుతం ప్రత్యేక రైళ్ల సంఖ్యను 42శాతం పెంచి 992 నడిపించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇంకా రైళ్లను పెంచాల్సిన అవసరం ఉంటే.. బ్యాకప్ ప్లాన్‌తో సిద్ధంగా ఉన్నామన్నారు. వివిధ ఓవర్ బ్రిడ్జి పనులకు సుమారు రూ.440 కోట్లు ఖర్చు చేయనున్నట్లు మరో అధికారి తెలిపారు. మిగతా రూ.495కోట్లతో స్టేషన్లకు వెళ్లే రోడ్ల మరమ్మతులు, ప్లాట్‌ఫారమ్‌లు, చుట్టుపక్కల సీసీ కెమెరాల ఏర్పాటు, స్టేషన్లలో వెయిటింగ్ హాల్స్‌తో పాటు ప్రయాణికుల కోసం అదనపు వసతి యూనిట్లు, వైద్య సదుపాయాలు తదితర కార్యకలాపాల కోసం వెచ్చించనున్నట్లు తెలిపారు. వారణాసి-ఝూన్సీల మధ్య రైల్వే లైన్ల డబ్లింగ్ పూర్తయ్యిందని.. ప్రయాగ్‌రాజ్-రాంబాగ్-ఝూన్సీ, జంఘై-ఫఫమౌ లైన్లు కుంభమేళాకు ముందే సిద్ధం చేస్తామని అధికారులు వివరించారు.

## ఎన్నికల సభలో ప్రసంగిస్తూ సొమ్మసిల్లిన ఖర్గే.. తర్వాత ఏం జరిగిందంటే?



**శ్రీనగర్:నవభూమి:** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల సభలో ప్రసంగిస్తుండగా అస్వస్థతకు గురయ్యారు. ఆయనకు కళ్లు తిరుగడంతో పడిపోబోయారు. ఖర్గే పరిస్థితిని గమనించిన కాంగ్రెస్ నేతలు వెంటనే ఆయనను పట్టుకున్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. జమ్ముకశ్మీర్‌లోని కతువాలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్నారు. ఆ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన కేంద్ర ప్రభుత్వం, బీజేపీపై మండిపడ్డారు. 'ఈ వ్యక్తులు (కేంద్ర ప్రభుత్వం) ఎన్నడూ ఎన్నికలు నిర్వహించాలని కోరుకోలేదు. సుప్రీంకోర్టు ఆదేశం తర్వాతే ఎన్నికలకు సిద్ధమయ్యారు. వారికి ఎన్నికలు అవసరం లేదు. లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా రిమోట్ కంట్రోల్‌తో ప్రభుత్వాన్ని నిర్వహించాలనుకున్నారు' అని విమర్శించారు. ప్రధాని మోదీ పదేళ్లలో భారతీయ యువతకు ఏమీ ఇవ్వలేదని ఆరోపించారు. 'పదేళ్లలో మీ శ్రేయస్సును తిరిగి తీసుకురాలేని వ్యక్తిని మీరు నమ్ముతారా? బీజేపీ నేత మీ ముందుకు వస్తే మీ శ్రేయస్సు గురించి అడగండి' అని అన్నారు.
కాగా, మల్లికార్జున్ ఖర్గే ప్రసంగిస్తూ అస్వస్థతకు గురయ్యారు. బీపీ పడిపోవడంతో ఆయనకు కళ్లు తిరిగాయి. వేదికపై ఉన్న కాంగ్రెస్ నేతలు దీనిని గమనించారు. వెంటనే ఆయన వద్దకు చేరుకుని పట్టుకున్నారు. అయినప్పటికీ ఖర్గే తన ప్రసంగాన్ని కొనసాగించారు. జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించడానికి తాము పోరాడుతామని అన్నారు. 'నాకు 83 ఏళ్లు. నేను అంత త్వరగా చనిపోను, ప్రధాని మోడీని అధికారం నుంచి తొలగించే వరకు నేను బతికే ఉంటాను' అని అన్నారు. అనంతరం కాంగ్రెస్ నేతలు ఖర్గేను ఆయన సీటు వద్దకు తీసుకెళ్లారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## పోలీస్ కానిస్టేబుల్‌ను ఢీకొట్టి, ఈడ్చుకెళ్లిన కారు.. గాయాలతో మృతి



**న్యూఢిల్లీ-నవభూమి:** రాత్రి విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ స్కూటర్‌పై పెట్రోలింగ్ చేశాడు. ఒక మలుపు వద్ద సిగ్నల్ ఇచ్చి మెల్లగా వెళ్లాడు. ఇంతలో వేగంగా వచ్చిన కారు కానిస్టేబుల్ నడుపుతున్న స్కూటర్‌ను ఢీకొట్టింది. కొంతదూరం ఈడ్చుకెళ్లింది. దీంతో తీవ్రంగా గాయపడిన ఆ కానిస్టేబుల్ మరణించాడు. కారులో ఉన్న వారు అక్కడి నుంచి పారిపోయారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. కానిస్టేబుల్ సందీప్ నైట్ డ్యూటీలో ఉన్నాడు. ఆ ప్రాంతంలో దోపిడీ కేసులు పెరుగడంతో సివిల్ డ్రెస్‌లో పెట్రోలింగ్ చేస్తున్నాడు.కాగా, ఆదివారం తెల్లవారుజామున 2:15 గంటల సమయంలో నాంగ్లోయ్ పోలీస్ స్టేషన్ నుంచి రైల్వే రోడ్డు వైపు స్కూటర్‌పై కానిస్టేబుల్ సందీప్ వెళ్తున్నాడు. ఒక కారును నిర్లక్ష్యంగా నడపడాన్ని గమనించాడు. ఆ కారును ఆపమని సిగ్నల్ ఇచ్చాడు. అయితే వేగంగా ఓవర్ టేక్ చేసిన ఆ కారు, కానిస్టేబుల్ స్కూటర్‌ను ఢీకొట్టింది. పది మీటర్ల దూరం వరకు ఆ కారు ఈడ్చుకెళ్లింది. అనంతరం కారులోని వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయారు.మరోవైపు తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ సందీప్‌ను హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అక్కడ వదిలేసిన కారును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను గుర్తించి అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## లే ఆఫ్‌ల సమస్యకు తోడైన కొత్త సవాళ్లు.. భారతీయులకు ఇబ్బందికరంగా హెచ్-1బీ నిబంధనలు





**న్యూఢిల్లీ-నవభూమి:** వీసా నిబంధనలను అమెరికా కఠినతరం చేయడంతో ఆ దేశంపై ఆశలు పెట్టుకున్న భారతీయులకు ఇబ్బందికర వాతావరణం ఏర్పడింది. ఇప్పటికే అమెరికన్ టెక్ ఇండస్ట్రీ లే ఆఫ్‌ల ప్రభంజనంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. ఈ పరిణామాలు ఇండియన్ వర్కర్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా హెచ్-1బీ వీసాలు ఉన్నవారి పరిస్థితి వర్ణనాతీతం. ఈ ధోరణితోపాటు కఠినమైన వీసా నిబంధనలను ప్రవేశపెట్టడం, దరఖాస్తు ధరను విపరీతంగా పెంచేయడం వల్ల అమెరికాలోని భారతీయ వలసదారులు, అంతర్జాతీయ విద్యార్థులు, నైపుణ్యం గల కార్మికులకు ప్రతికూల వాతావరణం ఏర్పడింది.
%ఇటీవల దాదాపు 438 టెక్ కంపెనీలు సుమారు 1,37,500 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికాయి. దీంతో ఆర్థిక ఒడిదొడుకులను తట్టుకుని నిలిచే కోట అని టెక్ రంగంపై గతంలో ఉన్న భావం చెదిరిపోతున్నది. ఉద్యోగాల కొరత వల్ల హెచ్-1బీ వీసాదారులపై విపరీతమైన ఒత్తిడి ఉంది. వీరు నిర్దిష్ట సమయంలో కొత్త ఉద్యోగాన్ని సంపాదించుకోగలగాలి లేదంటే, అమెరికాను విడిచిపెట్టి వెళ్లిపోవాల్సి ఉంటుంది.

**భారీగా పెరిగిన దరఖాస్తు రుసుములు**

అమెరికా వీసా విధానాల్లో ఇటీవల వచ్చిన మార్పులు ఇండియన్ వర్కర్ల పరిస్థితిని మరింత సంక్లిష్టం చేశాయి. అమెరికన్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ విడుదల చేసిన 2024 అక్టోబర్ వీసా బులెటిన్ రానున్న ఆర్థిక సంవత్సరానికి అందుబాటులో ఉండే ఇమిగ్రెంట్ వీసాల సమాచారాన్ని వెల్లడించింది. ఇది ఈబీ-5 ఇన్వెస్టర్ వీసా ప్రోగ్రామ్ సహా వివిధ వీసా క్యాటగిరీల్లోని దరఖాస్తుదారులకు ఆందోళనను రేకెత్తించింది. కొన్ని రంగాల్లో చెప్పుకోదగ్గ స్థాయిలో పెట్టుబడి పెట్టినవారు రెసిడెన్సీ పొందేందుకు ఇన్వెస్టర్ వీసా అవకాశం కల్పిస్తుంది. కానీ చైనా, భారత్ నుంచి వచ్చే దరఖాస్తులకు ఈ అవకాశాలు అందడంలో విపరీతమైన జాప్యం జరుగుతున్నది.
హెచ్-1బీ వీసా దరఖాస్తు రుసుము ఒక లబ్ధిదారుకు 10 డాలర్ల నుంచి 215 డాలర్లకు పెరిగింది. అంటే 2,150 శాతం పెరిగిందన్న మాట! పేపర్ ఫైలింగ్ రుసుము 460 డాలర్ల నుంచి 780 డాలర్లకు పెరిగింది. ఓ వైపు ఉద్యోగాల పరిస్థితి అనిశ్చితంగా ఉండగా, ఇంత భారీగా రుసుములు పెరగడం దరఖాస్తుదారులకు గుదిబండగా మారింది. గ్రీన్‌కార్డ్ దరఖాస్తుదారులకు కూడా నిబంధనలు మారాయి. ఐ-30 పిటిషన్ పేపర్ సబ్‌మిషన్‌కు రుసుము 675 డాలర్లకు, ఆన్‌లైన్‌లో దాఖలు చేస్తే వసూలు చేసే రుసుము 625 డాలర్లకు పెరిగింది, అసైలమ్ పిటిషన్‌లకు కొత్తగా 600 డాలర్ల ఫీజును నిర్ణయించారు. ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ ఎఫ్, ఎం, జే వీసాల కోసం దరఖాస్తు చేస్తే, పాస్‌పోర్టులకు సంబంధించి అదనపు తనిఖీలను ఎదుర్కోవాల్సి వస్తున్నది.

## అజ్మీర్ దర్గా ఓ శివాలయం.. హిందూ సేన పిటిషన్‌తో రాజస్థాన్‌లో దుమారం



**జైపూర్-నవభూమి:** రాజస్థాన్‌లోని అజ్మీర్ షరీఫ్ దర్గాను శివాలయంగా ప్రకటించాలని హిందూ సేన జాతీయ అధ్యక్షుడు విష్ణు గుప్తా అజ్మీర్ కోర్టులో పిటిషన్ వేశారు. సంకట మోచన శివాలయంపై ఈ దర్గాను నిర్మించారని, ఏఎస్ఐ చేత సర్వే చేయించాలని కోరారు.
దర్గా లోపల పూజలు చేసుకోవడానికి హిందువులకు అవకాశం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ నేత ప్రతాప్ సింగ్ ఈ పిటిషన్‌పై స్పందిస్తూ, రాజస్థాన్‌లో 11 లోక్ సభ స్థానాలను కోల్పోయిన తర్వాత అజ్మీర్ దర్గాపై బీజేపీ వివాదం సృష్టిస్తున్నదని ఆరోపించారు. ఎంఐఎం అధినేత ఒవైసీ స్పందిస్తూ.. దీనిపై మైనారిటీ శాఖ స్పందన తెలపాలని కేంద్ర మంత్రి రిజుజును కోరారు.

## నిర్మల, నడ్డాపై ఎఫ్ఐఆర్




**బెంగళూరు-నవభూమి:** కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, జేపీ నడ్డా సహా కర్ణాటక బీజేపీ నేతలపై సంచలన ఆరోపణలు వెలువడ్డాయి. దీంతో కేంద్ర మంత్రులు, రాష్ట్ర బీజేపీ నాయకులకు వ్యతిరేకంగా శనివారం బెంగళూరులోని తిలక్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. కర్ణాటకలో పలు కార్పొరేట్ కంపెనీలపై ఈడీ దాడులు చేయటం వెనుక కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఉన్నారని, వాటి ఆస్తుల్ని జప్తు, స్వాధీనం చేస్తామని బెదిరింపులకు దిగటంతో..సీఈవోలు, ఎండీలు, టాప్ ఎగ్జిక్యూటివ్స్ బలవంతంగా ఎన్నికల బాండ్స్ కొనుగోలు చేశారని 'జనాధికార సంఘర్ష్ పరిషత్' (జేఎస్‌పీ) సహ అధ్యక్షుడు ఆదర్శ్ ఆర్ అయ్యర్ ఆరోపించారు. బాండ్ల కొనుగోలు ముసుగులో దాదాపు రూ.8 వేల కోట్ల దోపిడీ జరిగిందని అన్నారు.
కేంద్ర మంత్రులు, కేంద్ర, రాష్ట్ర బీజేపీ నాయకులకు ఈ కుట్రలో పాత్ర ఉందని తన ఫిర్యాదులో ఆరోపించారు. బాండ్ల ద్వారా సమకూరినదంతా బీజేపీ కేంద్ర మంత్రులు, బీజేపీ నేతలు నగదుగా మార్చుకున్నారని, బాండ్ల కొనుగోలు ముసుగులో ఈ దోపిడీ జరిగిందని అయ్యర్ తెలిపారు. ఇందుకోసం బీజేపీ నాయకులు వివిధ స్థాయిలో కలిసి పనిచేశారని చెప్పారు. ఈ ఏడాది మార్చి 30న తిలక్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో అయ్యర్ ఫిర్యాదు చేశారు. అక్కడి డీసీపీ అధికారిని కూడా కలుసుకున్నారు. ఆ ఫిర్యాదుపై పోలీసులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దీంతో దీనిపై ఆయన కోర్టును ఆశ్రయించారు. పోలీసు అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. బెంగళూరులోని స్పెషల్ కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు తాజాగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.
నిర్మలా సీతారామన్ రాజీనామాకు సిద్ధరామయ్య డిమాండ్
నిర్మలా సీతారామన్‌పై కేసు నమోదైనందున ఆమె వెంటనే కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేయాలని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య డిమాండ్ చేశారు. ఆమె రాజీనామాను డిమాండ్ చేస్తూ బీజేపీ నేతలు ఎప్పుడు ఆందోళన చేస్తారని ప్రశ్నించారు. ఎన్నికల బాండ్ల కేసులో నిష్పాక్షిక విచారణ జరిగితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం రాజీనామా చేయాల్సి వస్తుందన్నారు.


## నన్ను జైలుకు పంపేందుకు కాంగ్రెస్ కుట్ర

**బెంగళూరు-నవభూమి:** తనపై కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని, 12 ఏండ్ల పాత కేసులో జైలుకు పంపించాలని అనుకుంటున్నదని కేంద్రమంత్రి, జేడీఎస్ నేత కుమారస్వామి ఆరోపించారు. అలాంటి పరిస్థితే వస్తే తానే స్వచ్ఛందంగా పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. కాంగ్రెస్‌ను తాను విమర్శించడం ప్రారంభించిన నాటి నుంచి తనపై సిద్ధరామయ్య సర్కారు కుట్ర చేస్తున్నదని ఆరోపించారు.కాంగ్రెస్ నేతల అక్రమాలకు సంబంధించి తన వద్ద ఉన్న పత్రాలు బయటపెడితే సిద్ధరామయ్య మంత్రివర్గంలోని ఆరేడుగురు రాజీనామా చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. గత ప్రభుత్వం 40 శాతం కమీషన్లు తీసుకుంటున్నదని ఆరోపించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు అంతకంటే ఎక్కువ శాతం కమీషన్లు తీసుకుంటున్నట్టు కాంగ్రెస్ వారే చెప్పుకుంటున్నారని పేర్కొన్నారు. కాగా, కుమారస్వామి ఆరోపణలు కేవలం అబద్ధాలని సిద్ధరామయ్య పేర్కొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఖర్గే ట్రస్టుకు స్థలం



**న్యూఢిల్లీ-నవభూమి:** కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కుటుంబానికి చెందిన సిద్ధార్థ విహార్ ట్రస్ట్ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం నుంచి రెండుసార్లు స్థలాలు పొందిందని బీజేపీ నేత ఎన్ఆర్ నరేశ్ ఆరోపించారు. యెడియూరప్ప ముఖ్యమంత్రిగా ఉండగా 2010లో బెంగళూర్ డెవలప్‌మెంట్ అథారిటీ (బీడీఏ) ఆయన ట్రస్ట్‌కు 8,125 చదరపు మీటర్ల స్థలాన్ని కేటాయించిందని, అనంతరం 2024 మేలో కాంగ్రెస్ సర్కారు కర్ణాటక ఇండస్ట్రీస్ ఏరియాస్ డెవలప్‌మెంట్ బోర్డు (కేఐఏడీబీ) నుంచి సివిల్ ఎమినిటీస్ (సీఏ) సైట్ ఐదు ఎకరాలు కేటాయించిందని ఆయన లోకాయుక్తకు దాఖలు చేసిన ఫిర్యాదులో ఆరోపించారు. మొదటిసారి తనకు కేటాయించిన స్థలం సమాచారాన్ని ఆయన దాచిపెట్టారని తెలిపారు. కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఖర్గే తన రాజకీయ బలాన్ని ఉపయోగించి రెండో స్థలాన్ని చేజిక్కించుకున్నారని రమేశ్ తెలిపారు.



## జనానికి పూర్తిగా జీర్ణం కాలేదు

కరోనా మహమ్మారి తీసుకువచ్చిన పరిస్థితులు ఇంకా జనానికి పూర్తిగా జీర్ణం కాలేదు. ఇప్పుడున్నది కనీవినీ ఎరుగని సన్నివేశం. సిడ్నీలో ఉన్నా, న్యూయార్క్‌లో ఉన్నా, లండన్‌లో ఉన్నా, హైదరాబాద్‌లో ఉన్నా, మనుషులు వాట్సప్‌లో మాట్లాడుకోవచ్చును, స్కైప్‌లో పలకరించుకోవచ్చును కానీ, అన్నిచోట్లా అందరూ లాక్‌డౌన్ లోనే ఉన్నారు. ప్రస్తుత పరిస్థితి ఎంతకాలం ఉంటుందో తెలియని అయోమయంలో ఉన్నారు. ప్రపంచయుద్ధాలు చూసినవారుండవచ్చు, అనేక ప్రాంతీయ, స్థానిక యుద్ధాలలో అష్టకష్టాలు పడినవారుండవచ్చు. దశాబ్దాల తరబడి బాంబుల వర్షంలో జీవితాన్ని ఈడ్చిన లెబనాన్ వంటి దేశాలుండవచ్చు, కానీ, ప్రపంచమంతా, దాదాపు 200 దేశాల్లో ప్రతిఒక్కరినీ ప్రమాదంలోకి నెట్టిన ఉపద్రవం మునుపు లేదు. గతంలో ఏ దేశంలో ఆ దేశం, ఏ ప్రాంతంలో ఆ ప్రాంతం స్థానికమయిన క్షామాలను, ఈతిబాధలను చవిచూసి ఉండవచ్చు. కానీ ప్రపంచీకరణ, అందరినీ అనుసంధానం చేసింది, ప్రళయంలో కూడా. ప్రపంచం ఇంత కుగ్రామంగా మారకపోతే, ఇవాళ కరోనా వికటాట్టహాసం గ్లోబు నలుమూలలా ప్రతిధ్వనించేది కాదు. ఒకప్పుడు వివిధ సిద్ధాంతాల అనుయాయులను వెటకరించేవారు, ఫలానావాడు రష్యాలో వర్షం పడితే ఇక్కడ గొడుగు పడతాడని, ఇంకొకడు, అమెరికా వాడు మాట్లాడితే ఇక్కడ చప్పట్లు కొడతాడని. ఇప్పుడు ఆ వెటకారం నిజమై కూర్చుంది. చైనాలో పుట్టిన వైరస్, పెరిగి ప్రపంచాన్ని చుట్టింది. అమెరికాను అతలాకుతలం చేస్తున్నది, ఇటలీని ఇక్కట్ల పాలు చేస్తున్నది. భారత్‌ను భయపెడుతున్నది. ఇది ఎంతవరకు వెడుతుందో, మనం ఏ మాత్రం నియంత్రించగలుగుతామో కానీ, ఈ సందర్భంలో మనం ఉన్నామని, బతకడానికి ప్రయత్నించామని గర్వపడవచ్చు. యువకులైనవారు, ఈ గండాన్ని సులువుగానే గట్టెక్కి, తమ పిల్లలకు, మనవలకు, తాము ఏ మహాప్రళయాన్ని దాటుకుని వచ్చారో కథలుకథలుగా చెప్పుకోవచ్చు. ముగిసినవారికి విషాదగాథ. నిలిచినవారికి విజయగాథ.

కనీవినీ ఎరుగని ఈ నిర్బంధం, కొత్త అనుభవాలను ముందుకు తెస్తున్నది. సొంతపనులకు ఇతరుల మీద ఆధారపడే సంపన్నులకు, నడిమితరగతి వారికి మళ్లీ శ్రమ విలువ తెలియజెబుతున్నది. కష్టమంటే ఏమిటో, ఏ కష్టానికి తాము ఏ ప్రతిఫలమిస్తున్నామో ఆలోచించేట్టు చేస్తున్నది. రద్దీలో హడావుడిలో వదలిపోయిన కుటుంబసంబంధాలను చివురింపుజేసుకోవడం ఎంత కష్టమో తెలియజెబుతున్నది. సమయం అపారంగా దొరుకుతున్నప్పుడు, దాన్ని సద్వినియోగం చేసుకోగల అవకాశాలను ఎంతగా విస్మరించామో కూడా ఇప్పుడు తెలియవస్తున్నది. అధికాదాయ వర్గాలు తమ అవసరాలను తీర్చుకోవడానికి కావలసినన్ని పద్ధతులు, అవకాశాలు లభిస్తున్నప్పుడు, ఇతరులతో కలసి పంచుకోవడం, దేనికోసమైనా క్యూలో నిలబడడం, దేని కొరతనైనా అనుభవించడం పూర్తిగా మరచిపోయారు. ఇప్పుడు, పరిమితమైన సప్లైల కోసం ఇతరులతో కలసి ఎదురుచూడడం, తమకు దొరకదేమోనన్న ఆందోళనతో ఎగబడడం, సేవలు లభించకపోతే స్వయంసేవలకు పాల్పడడం ఇవన్నీ కొత్త అనుభవాలే. మనుషులకు తెలిసి ఉండవలసిన జ్ఞానాలే. ఆన్‌లైన్ కోర్సులు చదవవచ్చు. కొత్త భాష ఏదైనా నేర్చుకోవచ్చు. మరచిపోయిన పుస్తకపఠనాన్ని మొదలుపెట్టవచ్చు. రాయదలచుకున్నవన్నీ రాసేయొచ్చు లేదా ఈ ఏకాంత నిర్బంధాన్నే రాసుకోవచ్చు. ఇద్దరు ముగ్గురు కలసి ఆడుకునే ఆటలను గుర్తు చేసుకోవచ్చు. ఇల్లు సర్దుకోవచ్చు. దుమ్ము దులుపుకోవచ్చు. మానవీయమైన అనేక కార్యకలాపాలకు ఈ సందర్భం తెరతీసింది. కొన్నేళ్ల కిందట, ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు కోతలు విపరీతంగా ఉన్నప్పుడు, గ్రామాల్లో జనం ఆ సమయంలో ఇళ్ల బయటకు వచ్చి, పొరుగువారితోను, స్నేహితులతోను ముచ్చటలాడేవారు. మనుషులు తమ సహజత్వంలోకి వెళ్లడానికి కరెంటు కోత కావలసివచ్చింది. టీవీలు ఆగిపోవలసి వచ్చింది. ఇప్పుడు సమస్త ప్రపంచమే స్తంభించిపోయింది. ఆధునిక మౌలిక వ్యవస్థలు, సాంకేతిక సదుపాయాలు అన్నీ పాక్షికంగానే అందుబాటులో ఉన్న సమయం. ఈ సమయాన్ని మరింతగా సద్వినియోగం చేసుకోవలసిన తరుణం. ఎందుకంటె, ఇళ్లలోనే ఉండాలి. బతికి బట్టగట్టాలంటే ఇళ్లలో ఉండడమే మార్గం. మరి, ఇంటిజీవితం బాగుంటే, ఇళ్లలో ఉండడం సులువు అవుతుంది. ఈ సమయం వృథా కాకుండా, ఏదో ఒక కొత్త శక్తి సమకూరుతుంది. ఆలోచించడం మానకండి. ప్రమాదం ఉన్న మాట నిజమే కానీ, అనుక్షణం భయపడుతూనే ఉండకండి. జాగ్రత్తల్లో ఉంటూనే, మారుతున్న పరిస్థితుల గురించి ఆలోచించండి. ఇప్పుడు మనం వదులుకున్న హక్కులు రేప్పొద్దున తిరిగి మనకు వచ్చేస్తాయా? ఈ లాక్‌డౌన్, షట్‌డౌన్ ప్రక్రియలు రేపు రాజకీయ ఉద్యమాల మీద కూడా ప్రభుత్వాలు ప్రయోగిస్తాయా?

ఈ ఆపత్కాలంలో మనం ప్రభుత్వాధినేతల మీద పెట్టుకుంటున్న విశ్వాసం ఆ తరువాత కూడా కొనసాగించగలమా? అసలు, కరోనా అనంతరం ప్రపంచం ఎట్లా ఉంటుంది? బలాబలాలు ఎట్లా మారతాయి? మన డబ్బు ఎంతగా పతనం అవుతుంది?

# భారతదేశ చరిత్రలో హిందూ కోడ్ బిల్లు - అంబేద్కర్ రాజీనామా చెరగని ముద్ర వేసింది



***-1938 నుండి 2023 వరకు ఎన్నో చర్చలు ప్రతి చర్చలు***
***-సనాతన వాదులే ఆది నుండి మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకం***
***- నాటి మహిళా పోరాట నాయకురాలు దుర్గాబాయి దేశ్ముఖ్ నుండి నేటితరం మహిళా నాయకుల వరకు మహిళా రిజర్వేషన్ల కోసం పోరాటం***
***- మహిళా రిజర్వేషన్ లలో సామాజిక వర్గాల కోట తేల్చని ప్రభుత్వం***
***( సెప్టెంబర్ 1951లో మహిళల కోసం హిందూ కోడ్ బిల్లు పెట్టిన సందర్భంగా వ్యాసం )***

భారతదేశ రాజకీయముకు చిత్రంలో గత 86 సంవత్సరాలుగా రకరకాల కారణాలు అభ్యంతరాల మధ్యన పెండింగ్ లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ ట్టకేలకు లోకసభ మరియు రాజ్యసభలో ఆమోదం లభించింది. భారతదేశ స్వాతంత్రం కోసం భారతీయులకు ఎంత అయితే పోరాటం చేశారో. స్వాతంత్రం అనంతరం మహిళలకు రిజర్వేషన్ల కోసం వారి హక్కులు అధికారాలు పురుషులతో సమానంగా కల్పించడం కోసం భారతదేశ తొలి న్యాయ శాఖ మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హిందూ కోడ్ బిల్లు రూపంలో 1951 సెప్టెంబర్ 27 ప్రవేశపెట్టిన బిల్లు పూర్తిస్థాయిలో ఆమోదం లభించకపోవడంతో మనస్థాపానికి గురై తన మంత్రి పదవికి రాజీనామా చేసిన తొలి భారతీయుడు . మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని 1938 నుండి మహిళల హక్కుల కోసం రిజర్వేషన్లు ప్రక్రియ ప్రారంభమైంది. భారతదేశంలో సనాతన ధర్మ వాదులు చాతుర్వర్ణ వ్యవస్థలో ఎస్సీలను, స్త్రీలను నాటి నుంచి నేటి వరకు అస్పృశ్యులు అంటరాని వారిగానే చూస్తున్నారు . ప్రధానంగా మహిళల హక్కుల కోసం 1938లో జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు, 1939 లో హిందూ పర్సనల్ లా పేరు మీద రిపోర్టును ఇచ్చారు , దానిపైన మళ్లీ 1941 లో బి ఎన్ రావు కమిటీ అపాయింట్ చేస్తారు . 1944లో బియన్ రావు తన రిపోర్టర్ ను అంద జె శారు. ఇదే అంశం పైన స్వాతంత్రం అనంతరం 1947లో నెహ్రూ ఆధ్వర్యంలో 24 సెప్టెంబర్ న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయశాఖ మంత్రిగా హిందూ కోడ్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టారు. 1950 - 51 అనేక చర్చల అనంతరం హిందూ కోడ్ బిల్లులో ప్రధానంగా నాలుగు అంశాలను చేర్చారు. మొదటిది హిందూ మ్యారేజ్ యాక్ట్, హిందూ వారసత్వ యాక్ట్ , మైనారిటీస్ అండ్ గార్డియన్ యాక్ట్ , అడాప్షన్ యాక్ట్ లు పొందుపరిచారు . ఈ అంశాలతో పార్లమెంట్లో బిల్లు ప్రవేశ పెట్టడంతో పార్లమెంట్లో



సభ్యులందరూ కూడా వ్యతిరేకించారు. భారతీయ జన సంగ్ నాయకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ కూడా తీవ్ర స్థాయిలో వ్యతిరేకించారు . అనాదిగా మనుశాస్త్ర ధర్మాన్ని సనాతన ధర్మం పేరు మీద మహిళలను కేవలం ఇంటికే పరిమితం చేసినవారు వారికి హక్కులు రావడంలో వ్యతిరేకించారు . ఇదే బిల్లును పార్లమెంట్ సెలెక్ట్ కమిటీ కూడా పంపారు .అక్కడ కూడా అందరు వ్యతిరేకించారు. హిందూ కోడ్ బిల్లులోని ఒకే ఒక అంశాన్ని వివాహం మరియు విడాకులు ఆమోదించి మిగిలిన మూడు తిరస్కరించారు. దీని
తో మనస్థాపానికి గురైన అంబేద్కర్ కేవలం హిందూ కోడ్ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందినందుకు మాత్రమే ఆయన తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. మహిళలకు రాజకీయాల్లో అన్ని రంగాల్లో అధికారికంగా రిజర్వేషన్ల కోసం
దుర్గాబాయి దేశ్ముఖ్ నుండి నేటితరం మహిళల వరకు పోరాడుతూనే ఉన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బిల్లు ప్రవేశపెట్టిన తర్వాత సుమారు 6 సార్లు లోకసభలో రాజ్యసభలో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు వేసిన కమిటీ ద్వారానే 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించింది . పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టిన ప్రతిసారి రకరకాల కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు సెప్టెంబర్ 20, 21 సెప్టెంబర్ 2023 న జరిగిన పార్లమెంట్ జాయింట్ సెషన్స్ లో బిల్లుకు ఆమోదం లభించింది కానీ రెండు అంశాలు ఒకటి 33 శాతం రిజర్వేషన్లు సామాజిక వర్గాల రిజర్వేషన్లు తేల్చలేదు. రెండు వెంటనే రాబోయే పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల్లో అమలు జరగటం లే దు మ రికొంత కాలం పాటు మహిళలు ఎదురు చూడవలసిన పరిస్థితి నెలకొంది . 1948 నుండి 2023 సెప్టెంబర్ వరకు మహిళలకు హక్కులు కల్పించడంలో పురుష ఆధిక్య సమాజం మనసు పట్టం లేదు. సరిగ్గా 1951 సెప్టెంబర్ లోని హిందూ కోడ్ బిల్లు పై పార్లమెంట్లో చర్చలు ప్రతి చర్చలు జరిగాయి అందులో కేవలం నాలుగు అంశాలను ఆమోదించి మిగిలిన వాటిని వాయిదా వేశారు. దాంతో మనస్థాపానికి గురైన అంబేద్కర్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. తర్వాత చాలా సంవత్సరాలు పాటు మహిళల హక్కులు బిల్లుపై ఎవరు ప్రస్తావన చేయలేదు. 1987 లో ఆనాటి ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ మార్గరెట్ హల్వా నాయకత్వంలో కమిటీ వేసి




అధ్యయనం చేయించారు. కమిటీ సిఫార్సులు అన్ని రంగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ప్రతిపాదించింది. ఆ తర్వాత వచ్చిన పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో పార్లమెంటు అసెంబ్లీ మినహాయించి స్థానిక సంస్థల్లో ముప్పై మూడు శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టాలను ఆమోదం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు స్థానిక సంస్థలతో పాటు ఆస్తిలో సమాన హక్కులు కల్పిస్తూ చట్టాలను రూపొందించారు. ఇలా ఒక్కొక్కటిగా మహిళల హక్కులు వాయిదాల పద్ధతిలో వచ్చాయి
. ప్రధాన చట్టసభలైన పార్లమెంటు అసెంబ్లీలో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తిరిగి ఉద్యమం పోరాటం ప్రారంభమైంది. అన్ని రాజకీయ పార్టీలు మహిళకు రిజర్వేషన్లు కల్పించాలని హామీలు ఇచ్చారు. దేవే గౌడ, అటల్ బిహారీ వాజ్పేయి లు ప్రధాన మంత్రు లు గా ఉన్న సమయంలో కూడా చట్టం సభల్లోకి మహిళా బిల్లు ప్రవేశపెట్టాలని చర్చలు జరిగాయి కమిటీలు కూడా వేశారు . అనంతరం యూపీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో కామన్ మినిమం ప్రోగ్రాం కింద 2004 తిరిగి 33 శాతం రిజర్వేషన్ బిల్లు ముందుకు తీసుకొచ్చారు 2008లో ఈ బిల్లు రాజ్యసభలో ఆమోదం కూడా పొందింది
నాటి నుంచి తిరిగి పెండింగ్ లో పడింది . మహిళా బిల్లుపై అందరూ బయట ఎన్ని మాట్లాడినా పార్లమెంటు రాజ్యసభలో బిల్లు ఆమోదం కోసం ఎవరు అంత సీరియస్ గా ప్రయత్నించలేదు. మహిళలు ఆకాశంలో సగం అధికారంలో సగం అంటూ ప్రసంగాలు చేసే నాయకులే అధికం. 1948లో హిందూ కోడ్ బిల్లు ప్రవేశపెట్టిన నాటి నుండి సనాతన వాదులు పార్టీలకు అతీతంగా వ్యతిరేకిస్తూ వచ్చినారు. స్వాతంత్రం కన్నా ముందు ఎన్నో నల్ల చట్టాలను నాటి బ్రిటిష్ ప్రభుత్వం నిషేధించింది అందులో ప్రధానమైనవి సతీసహగమనం, బాల్యవివాహాలు, దేవదాసి వ్యవస్థ లాంటి సాంఘిక దురాచారాలను బ్రిటిష్ వారు నిషేధించారు. హిందూ కోడ్ బిల్లు పాక్షికంగా అమలులోకి వచ్చినప్పుడు అందులో ప్రధానంగా నాలుగు అంశాలు తీసుకున్నారు. వివాహానికి చట్టబద్ధత కల్పించడం, విడాకులు పునర్వివాహం , దత్తత తీసుకునే హక్కు, కులాంతర వివాహాలకు ఆమోదం లభించింది అందులో పొందుపరిచిన చాలా అంశాలను కామన్ సివిల్ కోడ్ ఇలాంటివి ఇంకా ఎన్నో ఉండేవి. మహిళా బిల్లు అధికారికంగా ఆమోదం లభించిన తక్షణమే అమల్లోకి రాకపోవడంతో మహిళలు ఇంకా వేచి చూడవలసిన అవసరం ఉంది అది నేటి తరం మహిళలకు అందని ద్రాక్షగా మిగిలిపోయింది. హిందూ కోడ్ బిల్లులోనే పొందుపరిచిన అన్ని కూడా విడివి విడివిడిగా అనేక చట్టాలు వచ్చాయి అందులో ప్రధానంగా గృహహింస చట్టం ఒకటి అంబేద్కర్ మహిళ పట్ల మూడు అంశాలను కోరుకున్నారు ప్రతి మహిళా జ్ఞానవంతురాలు కావాలని వారు స్వశక్తితో ఎదిగి అందరితో సమానంగా ఆత్మ గౌరవంగా బతకాలని ఆయన అనేక రచనలు తన అభిప్రాయాన్ని వెలిగించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1942లో వైస్ రాయి కౌన్సిల్ సభ్యులుగా ఉన్నప్పుడే మహిళలకు కార్మికులకు అనేక హక్కులు చట్టాలుగా కల్పించారు. మహిళలకు ప్రధానంగా విద్య ఉద్యోగ ఉపాధి కల్పనలో అవకాశం ఇచ్చారు. ఉద్యోగులు పనిచేస్తున్న ప్రాంతంలో వివక్షతకు గురుకుల కూడదని , మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయటానికి ప్రత్యేక చట్టాలు రూపొందించారు . భారతదేశంలోని సాంప్రదాయాలకన్న భారత రాజ్యాంగమే గొప్పదని దిగువంత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి హోదా లో ఒరిస్సాలో పర్యటన సందర్భంగా పూరీలోని జగన్నాథ స్వామి దేవాలయంలో పూజల్లో పాల్గొనడానికి వెళ్లిన సమయంలో అక్కడ పూజలు అడ్డుకున్నప్పుడు ఇందిరాగాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆచారాలు వ్యవహారాల కన్నా రాజ్యాంగం గొప్పదని దాని ద్వారానే తాను ప్రధానమంత్రి నయానని స్పష్టం చేశారు. భారతదేశ నిచ్చెన మెట్ల కుల, మత వ్యవస్థ లు మహిళలను, దళితులను ఎప్పుడు రకరకాల ఆచారాలు వ్యవహారాల పేరు మీద దూరంగానే ఉంచుతూ వస్తున్నారు. ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చొరవ తీసుకొని ఎట్టకేలకు మహిళా బిల్లు ఆమోదం పొందే లాగా చర్యలు తీసుకున్నారు. ఇందులో సామాజిక వర్గాల వారిగా రిజర్వేషన్లు తేల్చవలసి ఉంది. ప్రధానంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయశాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే నాలుగు అంశాలతో సమగ్రంగా ప్రవేశపెట్టిన హిందూకోడులోని బిల్లు అంశాలను ఒక్కొక్కటిగా నాటి నుండి నేటి వరకు అమలు చేయడానికి ఆమోదించారు.
భారతదేశం నేటికీ కూడా ముమ్మాటికి రిజర్వేషన్ల దేశం. సామాజిక వివక్షతలు ఉన్నన్ని రోజులు వ్యక్తి స్వేచ్ఛ వచ్చేవరకు ఇవి కొనసాగాల్సిన అవసరం ఉన్నది. మహిళల రిజర్వేషన్ల బిల్లు కోసం ఆది నుంచి పోరాడిన మహిళలకు ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా అభినందలు తెలుపవలసినటువంటి బాధ్యత మనందరిపై ఉంది. చరిత్రలో ఎప్పటికీ హిందూ కోడ్ బిల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు విడదీయరాని బంధంగా మిగిలిపోయింది

***అస శ్రీరాములు***
***సీనియర్ జర్నలిస్ట్***

# దాడులు.. ప్రతి దాడులతో అట్టుడుకుతున్న పశ్చిమాసియా

టెల్ అవీవ్, సెప్టెంబర్ 28: దాడులు, ప్రతి దాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఏ క్షణాన ఏం జరుగుతుందోనని ఆయా దేశాల పౌరులు బిక్కుబిక్కుమంటున్నారు. హెజ్బొల్లా అంతమే లక్ష్యంగా గత కొద్ది రోజులుగా ఇజ్రాయెల్ చేస్తున్న దాడులు లెబనాన్‌లో విధ్వంసం సృష్టిస్తున్నాయి. ఇప్పటికే వందలాది మంది మరణించారు. తాజా దాడుల్లో హెజ్బొల్లా అధినేత నస్రల్లాను హతమార్చి ఆ సంస్థను దారుణమైన దెబ్బ తీసిన ఇజ్రాయెల్ మరో కీలక విజయాన్ని సాధించింది. ఈ దాడిలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ జనరల్ అబ్బాస్ నిల్ఫోరూషన్ కూడా మరణించారు. నస్రల్లా మరణంతో అప్రమత్తమైన ఇరాన్ తమ దేశ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని సురక్షిత ప్రాంతానికి తరలించింది. ఇజ్రాయెల్ దాడిని ఖమేని తీవ్రంగా ఖండించారు. %గత ఏడాదిగా గాజాతో జరిగిన యుద్ధం నుంచి పాఠాలు నేర్చుకోని ఇజ్రాయెల్ లెబనాన్‌లోనూ అసంబద్ధ విధానాన్ని అవలంబిస్తున్నదని విమర్శించారు. ఈ సందర్భంగా ముస్లింలంతా లెబనాన్‌కు, హెజ్బొల్లాకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. నస్రల్లా మృతిపై ఇరాన్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. లెబనాన్ దాడులతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో దేశవ్యాప్తంగా అదనపు బలగాలను మోహరిస్తున్నట్టు ఇజ్రాయెల్ అధికారులు చెప్పారు. శుక్రవారం ఐరాసలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రసంగించారు. లెబనాన్‌లో తమ లక్ష్యం నెరవేరే వరకు తమ దాడులు ఆగవని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన రెండు మ్యాప్‌లను ప్రదర్శించారు. కుడి చేతిలో నల్లని రంగుతో ఉన్న మ్యాప్‌లో మధ్య ప్రాచ్య దేశాలైన ఇరాన్, ఇరాక్, సిరియా, యెమన్ దేశాలు ఉండగా వాటికి ఆయన 'శాపం'గా పేర్కొన్నారు. అలాగే ఎడమ చేతిలో పచ్చ రంగుతో ఉన్న మ్యాప్‌లో భారత్, ఈజిప్ట్, సూడాన్, సౌదీ అరేబియా దేశాలు ఉండగా, వాటిని ఆయన 'దీవెన'గా తెలిపారు. అయితే రెండు మ్యాపుల్లో పాలస్తీనా ప్రస్తావన లేకపోవడం గమనార్హం. ఈ సందర్భంగా శాపం దేశాల్లో ఇరాన్ ఉండటాన్ని ఆయన ప్రస్తావిస్తూ ప్రస్తుతం పశ్చిమాసియాలోని సంఘర్షణ పరిస్థితులకు ఇరాన్, దాని మిత్ర దేశాలే కారణమని ఆరోపించారు. అదే సమయంలో పచ్చని రంగుతో ఉన్న 'దీవెన' దేశాల గురించి మాట్లాడుతూ అవన్నీ తమ మిత్ర, కాబోయే మిత్ర దేశాలుగా పేర్కొన్నారు. కాగా, నెతన్యాహూ ప్రసంగిస్తుండగా, నిరసనగా అనేక మంది దౌత్యవేత్తలు సమావేశం నుంచి వాకౌట్ చేశారు.
మరోవైపు నస్రల్లా మృతి విషయం తెలుసుకున్న ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ తన అమెరికా పర్యటనను కుదించుకుని ఇజ్రాయెల్‌కు తిరిగి వచ్చారు. ఇజ్రాయెల్ గడ్డపై అడుగుపెట్టిన వెంటనే టెల్ అవీవ్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు సహా సెంట్రల్ ఇజ్రాయెల్ అంతా సైరన్‌లు మోగించి స్వాగతం చెప్పారు. సైరన్‌లు మోగిన కొద్ది క్షణాలకే యెమెన్ నుంచి ఆ దేశ భూభాగంపైకి క్షిపణి దాడి జరిగింది. అయితే దానిని మిలటరీ సమర్థంగా తిప్పికొట్టింది. నెతన్యాహూ లక్ష్యంగా ఆ దాడి జరిగిందా అన్న దానిపై అధికారులు వివరణ ఇవ్వలేదు. శనివారం కూడా ఇజ్రాయెల్ మిలటరీ దక్షిణ బీరుట్, తూర్పు లెబనాన్‌లోని బెకా వ్యాలీపై దాడులు చేసింది. అదే సమయంలో హెజ్బొల్లా ఉత్తర, కేంద్ర ఇజ్రాయెల్‌తో పాటు ఇజ్రాయెల్ ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌పై డజన్ల కొద్దీ రాకెట్లు, క్షిపణులతో దాడులు చేసింది. శుక్రవారం దాడిలో ఆరుగురు పౌరులు మరణించగా, 91 మంది గాయపడినట్టు లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. శుక్రవారం తాము జరిపిన వైమానిక దాడుల్లో హెజ్బొల్లా అధినేత హసన్ నస్రల్లాను హతమార్చినట్టు ఇజ్రాయెల్ శనివారం ప్రకటించింది. దానిని హెజ్బొల్లా కూడా నిర్ధారించింది. ఈ దాడిలో అతని కుమార్తె జైనబ్ నస్రల్లా కూడా మృతి చెందినట్టు సమాచారం. కొన్ని నెలలుగా జరుగుతున్న యుద్ధంలో లెబనాన్‌కు ఇది దారుణమైన దెబ్బ అని విశ్లేషకులు వ్యాఖ్యానించారు. నస్రల్లా అంతంతో తమ లక్ష్యం పూర్తి కాలేదని, మరిన్ని దాడులు కొనసాగుతాయని ఇజ్రాయెల్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ హెర్జీ హలేవి తెలిపారు. నస్రల్లా మరణం తమ నిరోధక బలాన్ని మరింత పెంచుతుందని హమాస్ ప్రకటిం చింది. నస్రల్లా మార్గాన్ని కొనసాగిస్తామని ఇరాన్ ప్రకటించింది. నస్రల్లాను చంపడాన్ని నిరసిస్తూ ఇరాన్‌లో నిరసనలు పెల్లుబికాయి. వేలాది మంది రాజధాని టెహ్రాన్‌తో పాటు దేశవ్యాప్తంగా నస్రల్లా చిత్రాలు, పాలస్తీనా, హెజ్బొల్లా జెండాలు చేతపట్టి ప్రదర్శనలు నిర్వహించారు. గత 32 ఏండ్లుగా హెజ్బొల్లాను విజయవంతంగా నడిపిస్తూ వచ్చిన నస్రల్లా మరణంతో దాని వారసుడెవరన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే నస్రల్లా మృతి చెందినంత మాత్రాన ఆ సంస్థ కుప్పకూలుతుందనో, బలహీన పడుతుందనో భావించడం అత్యాశే. అయితే దాని ఆత్మవిశ్వాసం దెబ్బతినడం ఖాయం. ఈ పరిస్థితుల్లో హాషీమ్ సఫీద్దీన్‌ను వారసునిగా ఎంపిక చేయవచ్చునని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం హెజ్బొల్లా రాజకీయ వ్యవహారాలు చూస్తూ జిహాద్ కౌన్సిల్ గ్రూపుల సభ్యునిగా ఉన్న సఫీద్దీన్.. నస్రల్లా కజిన్ కూడా. 2017లోనే ఇతడిని అమెరికా ఉగ్రవాదిగా ప్రకటించింది. నస్రల్లా కూడా ఇతనికి సంస్థలో వివిధ హోదాలు కట్టబెట్టి అతడిని నేతగా తయారు చేశారు. అతని భౌతిక ఆకారం, ప్రవర్తన కూడా నస్రల్లాను పోలి ఉంటుందని, అతడే కాబోయే నేత అని అంటున్నారు. లెబనాన్-ఇజ్రాయెల్ మధ్య ప్రస్తుతం జరుగుతున్న సంఘర్షణలో హసన్ నస్రల్లా కీలక పాత్ర పోషించాడు. ముఖ్యంగా సిరియన్ అంతర్యుద్ధంలో హెజ్బొల్లా తరఫున పోరాటం జరిపి అధ్యక్షుడు బషర్ అస్సద్ స్థానాన్ని బలీయం చేయడానికి సహాయం చేశాడు. ఇరాన్‌తో పాటు హమాస్ వంటి సంస్థల నేతలతో మంచి సంబంధాలు ఏర్పాటు చేసుకుని హెజ్బొల్లాను ఇజ్రాయెల్‌కు ప్రధాన ప్రత్యర్థిగా తయారు చేశాడు. బీరుట్‌లోని పేద కుటుంబంలో 1960లో జన్మించిన నస్రల్లా 16 ఏండ్లకే షియా రాజకీయ, పారా మిలటరీ గ్రూప్‌లో చేరారు.



## ఆలయ మండపాలు

**భక్తి**

వేదం చివరి భాగంగా ఉండేవి 'ఉపనిషత్తులు'. అందువల్ల వాటికి 'వేదాంతం' అనే పేరు వచ్చిందని చెబుతారు. రుగ్వేదం జ్ఞాన కాండ, యజుర్వేదం కర్మానికి సంబంధించిన కాండ అంటారు. సామవేదాన్ని ఉపాసన కాండగా, అధర్వ వేదాన్ని ఆత్మజ్ఞాన భాండాగారమైన 'బ్రహ్మవేదం'గా పరిగణిస్తారు. అందులో ఎంతో కొంత కర్మ, ధర్మ, ఉపాసన విధానాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆత్మజ్ఞానం, మోక్షం, సాధనా మార్గం వంటి ఆధ్యాత్మిక అంశాలకు ఉపనిషత్తులే కేంద్రాలు. ప్రతి శాస్త్రానికీ ఒక ప్రత్యేకమైన భాష ఉంటుంది. అందులోనివే పారిభాషిక పదాలు. వాటిని యథాతథంగా చెబితే సామాన్యులకు అంత సులభంగా అర్థం కాదు. తపోనిష్ఠతో రుషులు దర్శించిన సత్యాన్ని వారికి వివరంగా తెలియజెప్పాలి. దానికి అనువుగా, పోలికలు (ఉపమానాలు) కలిసేలా చెప్పాల్సి ఉంది. అపరోక్ష జ్ఞానం అంటే, తపస్సు ద్వారా సమాధి స్థితికి చేరి పొందిన జ్ఞానం. అలాంటి అపరోక్ష జ్ఞానదీపాలే ఉపనిషత్తులు. వాటిని దర్శించి, అనుభూతి చెంది, తమ అనుభవాల్ని విపులీకరించేందుకు రుషులు ప్రయత్నించారు. దానికి పరీక్షలు, పరిశోధనలు, వాద ప్రతివాదాలు, రుజువులు, హేతువులు అవసరం లేదు. వాటికి అవే ప్రామాణికాలు. అరణ్యవాసులైన వారు సత్యస్వరూపాన్ని తమదైన రీతిలో వర్ణించారు. వ్యక్తి అవగాహనా శక్తిని బట్టి ఉపనిషత్తుల్ని అర్థం చేసుకోవచ్చు. బ్రహ్మను 'సర్వాత్మ' అంటుంది ఉపనిషత్తు. బ్రహ్మ అంటే బృహత్. అంతకు మించినది లేదు అని దాని అర్థం. ఆ పదాన్ని విస్తారంగా పరిశీలిస్తే- అది 'సత్యం, జ్ఞానం, అనంతం'గా స్ఫురిస్తుంది. సామాన్యుల స్థాయికి తగినట్లు, పరమాత్మ సత్యస్వరూపుడు, జ్ఞాన స్వరూపుడు, అనంతుడు- అని నిర్గుణిని గురిగా చేసి ఒక రూపకల్పన చేయాలి. రుషుల దివ్యానుభూతులే శ్రుతులు. రుషి పరంపర వాటిని స్మృతుల రూపంలో సామాన్య ప్రజానీకానికి అందుబాటులో ఉంచింది.
విద్య అంటే ఆధ్యాత్మిక విద్య. అది ఆత్మపరమైనది. ఆత్మవిచారం ఎవరికీ అంత సులభంగా కలగదు. అందుకు తగిన వాతావరణం కావాలి. గురుశిష్యులు ముఖాముఖి ఆత్మసంవాదంలో తేల్చుకోవాల్సిన విశిష్ట జ్ఞానం అది. శిష్యులు నేర్చుకోదగింది. ఆ వాతావరణం నెలకొనేందుకు మూడుసార్లు శాంతి మంత్రాన్ని వర్ణించాలి. ఒక ఆచారంగా అది కనిపించవచ్చు. ముమ్మారు ఓంకార నాదం వల్ల కావాల్సిన వాతావరణం ఏర్పడుతుంది. అప్పుడు సాధన సుగమం అవుతుంది. ఆత్మావలోకనం సుసాధ్యంగా మారుతుంది. ఆత్మస్వరూపాన్ని తెలుసుకొనేందుకు ధ్యానమే రాజమార్గం అంటారు విజ్ఞులు. అదే రాజయోగ మార్గం!
శరీరం లోపల ఉంటూ, చైతన్యవంతం చేయగల శక్తినే 'ఆత్మ'గా భావిస్తారు. బయట విశ్వవ్యాప్తంగా ఉన్న చైతన్యాన్ని 'బ్రహ్మ'గా చెబుతారు. ఆత్మను సామాన్య దృష్టికి అనువదించాలంటే, ఉపమాన అలంకారాన్ని ఆశ్రయించాలి.

## మధ్యాహ్నం నిద్ర ఇబ్బంది పెడుతుంటే



మధ్యాహ్నం కునుకు మంచిదే అంటారు. కానీ ఆఫీసులో ఆ కునుకు కెరీర్‌పై ప్రభావాన్ని చూపించవచ్చు. మధ్యాహ్నం నిద్ర చాలామందికి ఎదురయ్యేదే. ఈ పరిస్థితిని బయటపడాలంటే ఇలా చేయాలంటున్నారు నిపుణులు. లంచ్‌లో ఎక్కువ కార్బోహైడ్రేట్స్ లేకుండా చూసుకోవాలి. ముఖ్యంగా రైస్ తినడం వల్ల నిద్ర ముంచుకొస్తుంది. కార్బోహైడ్రేట్స్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుంది. ఇది నిద్రను ప్రేరేపించే రసాయనం అయినటువంటి ట్రిప్టోఫన్‌ను వేగంగా విడుదలయ్యేలా చేస్తుంది. రాత్రుళ్లు పొద్దుపోయే వరకు టీవీ చూడటం వల్ల దాని ప్రభావం నిద్రపై పడుతుంది. బెడ్‌పైకి చేరిన తరువాత ఫోన్ చూసే అలవాటు కూడా మంచిది కాదు. బ్లూ లైట్ నిద్రను దూరం చేస్తుంది. రాత్రివేళ త్వరగా పడుకుని, సూర్యోదయం కన్నా ముందే లేవడం అలవాటు చేసుకోవాలి. దీనివల్ల శరీరానికి, మనసుకు అవసరమైన విశ్రాంతి లభిస్తుంది. ఇది రోజంతా యాక్టివ్‌గా ఉండటానికి దోహదపడుతుంది. శరీరానికి తగినంత ఎనర్జీ అందనప్పుడు కూడా అలసట వస్తుంది. శక్తి కావాలంటే నట్స్, బెర్రీస్, డేట్స్ తీసుకోవాలి. ఇవి ఎక్కువ ఎనర్జీని అందిస్తాయి. ఇవి అలసటను దూరం చేసి శరీరానికి శక్తిని అందిస్తాయి. ప్రతిరోజు వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలి. దీనివల్ల ఆ రోజంతా హుషారుగా ఉంటుంది. కనీసం నలభై ఐదు నిమిషాలు వేగంగా వాకింగ్ చేస్తే మంచి ఫలితం ఉంటుంది. యోగా, మెడిటేషన్ వంటివి కూడా మంచి ఫలితాలను ఇస్తాయి.

# ప్రియ సంకల్పం..

ఒకరోజు మీరు నిద్ర లేచారు.. వీధులన్నీ చెత్తతో నిండిపోయున్నాయి.. సముద్రపు ఒడ్డున సేద తీరాలనుకున్నారు.. అక్కడా అదే పరిస్థితి.. అడవిలోకి వెళ్లినా.. కుప్పలు తెప్పలుగా ఉన్న చెత్త మిమ్మల్ని పలుకరిస్తే? ఇండ్లల్లో.. బడిలో.. టాయిలెట్స్ ఉంటాయి.. కానీ, అక్కడ నీటి కొరత వల్ల వాడలేకపోతే.. అప్పుడు మీ పరిస్థితి ఏంటి? ఈ సమస్యలు పరిష్కారమయ్యేనా? అవుతాయో.. లేదో తెలియదు కానీ.. చెన్నైకి చెందిన విష్ణుప్రియ.. నీటి కొరత.. వ్యర్థ నిర్వహణ గురించి.. మీల్ అనే డాక్యుమెంటరీలో చక్కగా పించింది.. ఎంతో కొంతమంది దీన్ని చూసైనా మారితే బాగుంటుందని భావిస్తున్నది. చాలామంది అమ్మాయిలు ఈ కారణంగానే ఆ రోజుల్లో స్కూల్స్ మానేస్తున్నారు. చిన్న వయసులోనే గ్రామాల్లో ఆడపిల్లలు చనిపోతున్నారన్న విషయం తెలిసి ఆశ్చర్యానికి లోనైంది. సరైన టాయిలెట్స్ నిర్మాణం జరుగకపోవడం వల్ల వాళ్లు అనారోగ్యాల బారిన పడి చనిపోతున్నారన్నదే ఆమె బాధ. ప్లాస్టిక్ ప్యాకింగ్‌లో వచ్చేవాటి మీద నాకు నేనుగా నిషేధం విధించుకున్నా. నేనే స్వయంగా సబ్బులు, షాంపూలు తయారు చేసుకున్నా.

టాయిలెట్ మోడల్స్‌ని రూపొందించాలని భావించింది. ఇదే విషయం ఫ్రెండ్స్‌తో షేర్ చేసుకుంది. వారి సహకారంతో రీసెర్చ్ మొదలుపెట్టింది. ఇదంతా ఒక డాక్యుమెంటరీలా తీసి అందిస్తే మరింత బాగుంటుందని భావించారు ఆమె స్నేహితులు.

**కథ ఆరంభం..**

చైనాలాంటి దేశాల్లో నీరు లేకుండా టాయిలెట్ల నిర్మాణం చేస్తుంటారు. అది కూడా పెద్ద పెద్ద అపార్టుమెంట్లలో. అదంతా ఆర్కిటెక్ట్ చేతిలో ఉంటుంది. తాను కూడా ఒక ఆర్కిటెక్ట్. అందుకే తానూ ఏదైనా ఇన్నోవేటివ్‌గా ఎకో ఫ్రెండ్లీ టాయిలెట్స్ నిర్మాణం చేయించాలనుకుంది. దీనిగురించి ఆన్‌లైన్‌లో రీసెర్చ్ చేసింది. ఎన్నో కేస్ స్టడీస్, ఫారినర్స్ రాసిన ఆర్టికల్స్ తిరగేసింది. కానీ లైవ్ వర్కింగ్ మోడల్ ఉంటేనే అది సాధ్యమని రంగంలోకి దిగింది. తిరుచ్చిలోని ముసురికి పయనమైంది. అక్కడికి వెళ్లాక ఆశ్చర్యపోవడం తనవంతయింది. అక్కడ కంపోజిట్ గార్బేజ్‌ని ఏర్పాటు చేసి చెత్తను వేరుచేసే యూనిట్ ఉంది. అంత చిన్న టౌన్‌లో అలాంటి టెక్నిక్‌లను వాడడం నిజంగా ఆశ్చర్యాన్ని

ఎర్త్ ఆర్కిటెక్చర్ చేశాను. అంటే సిమెంట్, కాంక్రీటు కాకుండా రాళ్లు, బురదతో సుందరమైన ఇంటిని నిర్మించవచ్చు అని ప్రచారం చేస్తున్నా. యమునా నది, బెంగళూరులో ఉన్న నది మనకు ఇప్పటికే డేంజర్ బెల్స్ మోగిస్తున్నాయి. ఎండాకాలంలో వర్షాలు.. ఇలా వాతావరణంలో అనుకోని మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మనం వర్షపు నీటిని వడిసి పట్టి భూగర్భజలాలను పెంచుకుందాం. ఇప్పటికే మన ఆహారంలో కూడా ప్లాస్టిక్ వచ్చి చేరింది. స్వీడన్, ఇతర కొన్ని దేశాలు చెత్తను కాల్చి వేస్తాయి. కొన్ని దేశాలు ఏకంగా వేరే దేశాలకు చెత్తను ఎగుమతి చేసి దాని ద్వారా ఎలెక్ట్రిసిటీని పొందుతున్నాయి. అలాంటి టెక్నాలజీలు మన దగ్గర కూడా వస్తే ఎంత బాగుంటుందో కదా! దీన్ని ఒక ఉద్యమంలా చేస్తే త్వరలోనే స్వచ్ఛ భారతదేశాన్ని చూడొచ్చు అంటున్నది విష్ణుప్రియ.



కలిగించే విషయమే. అక్కడే ఎనిమిది రోజులు ఉండి సమాచారాన్ని సేకరించింది. అక్కడి కంపోస్ట్ యార్డ్‌ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. దానికి వచ్చిన ఆదరణ చూసి డాక్యుమెంటరీ తీయగలననే నమ్మకం ఏర్పడింది. ఆ తర్వాత డాక్యుమెంటరీ మొదలైంది. దీన్ని కోయంబత్తూరు, బెంగళూరు, పాండిచ్చేరి, హైదరాబాద్, చెన్నై, మధురై, తంజావూరులలో తీసింది. వాళ్ల టీమ్ అయితే లడక్, న్యూఢిల్లీలో కూడా తీయాలనుకున్నారు. కానీ అది సాధ్యపడలేదు.

**మనమే చేయాలి..**

విష్ణుప్రియ మాస్టర్స్ డిగ్రీ చేయాలనుకుంది. కానీ ఇవన్నీ గమనించి చదువు వదిలి ఈ డాక్యుమెంటరీ కోసం చాలా కష్టాలు పడింది. ఈ డాక్యుమెంటరీ చేస్తున్నప్పుడు కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి ఎకో ఫ్రెండ్లీ టాయిలెట్స్‌ను గమనించింది. చెన్నైకి దగ్గరలోని పాఠశాల.. కృష్ణమూర్తి ఫౌండేషన్ స్థాపించిన ఈ స్కూల్ ఎకోఫ్రెండ్లీ టాయిలెట్స్‌లో టాప్‌గా నిలిచింది. ఈ డాక్యుమెంటరీ తీస్తున్నప్పుడు పారిశుద్ధ్య కార్మికుల శ్రమ ఆమెకు బాగా అర్థమైంది. వారి స్థితిగతులు ఆమెను చలింపచేశాయి. వారి పట్ల ఇతరులు ఎంత ఏహ్యాభావంతో ఉంటారో గమనించింది. కాసేపు దుర్గంధాన్నే మనం భరించలేం. అలాంటిది అంత భరిస్తూ వాళ్లు పనిచేయడం మామూలు విషయం కాదంటున్నది విష్ణుప్రియ. మనం కనీసం చెత్తను వేరుచేసి పాడేస్తే వారికి కూడా పెద్ద ఉపశమనం కలిగించిన వాళ్లమవుతాం. మనం చెత్తను ఎలా పడితే అలా పడేయకుండా సెపరేట్ చేయాలి. అలా చేస్తే వారు ఆ చెత్తను ఏడు లేదా ఎనిమిది రకాలుగా రీసైకిల్ చేయొచ్చు. మనం సరిగా విభజించం కాబట్టి వాళ్లూ ఆ పని సరిగా చేయలేరంటున్నది. ప్రభుత్వాలు ఈ చెత్త కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపడితే మంచి జరుగుతుంది. కానీ వాళ్లూ ఆ పని చేయకపోవడం వల్ల గుట్టలుగా చెత్త పేరుకుపోతున్నదంటున్నదీ అమ్మాయి. స్నానం చేసిన నీళ్లు అలా ఊరికే డ్రైనేజ్‌లో కలువకుండా ఆ నీళ్లను వేరే పనికి అంటే.. వాహనాలు కడుగడానికి, మొక్కలకు.. ఇలా ఉపయోగిస్తే మంచిదంటున్నది. అపార్టుమెంట్లు, గేటెడ్ కమ్యునిటీలు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టాలంటున్నది.

**మన దగ్గర కూడా..**

మా అమ్మానాన్న నాకు ఎంతో సపోర్ట్ చేశారు. రెండు సంవత్సరాలుగా నేను సబ్బులు, షాంపూలు వాడడం మానేశా. ప్లాస్టిక్ ప్యాకింగ్‌లో వచ్చేవాటి మీద నాకు నేనుగా నిషేధం విధించుకున్నా. నేనే స్వయంగా సబ్బులు, షాంపూలు తయారు చేసుకున్నా. ఎక్కడికి వెళ్లినా ప్లేట్, స్పూన్‌లాంటివి వెంట తీసుకెళుతున్నా. డిస్పోజల్ వాటిని అస్సలు వాడడం లేదు. నేను

ఈ డాక్యుమెంటరీ సంభాషణ తమిళంలో సాగుతుంది.. అర్థం కావడం కోసం ఇంగ్లిష్‌లో సబ్‌టైటిల్స్ కూడా వస్తుంటాయి. ఓపెనింగ్‌లోనే చెత్త వేయండమ్మా అంటూ మున్సిపాలిటీ వాళ్లు వస్తారు.. తడి, పొడి.. ప్లాస్టిక్, నాన్‌ప్లాస్టిక్.. ఇలా సంబంధం లేకుండా చెత్తంతా ఒకే చోట వేసేస్తారు.. ఊరి బయట పెద్ద డంపింగ్ యార్డ్‌లో ఈ చెత్తంతా పోగై ఉంటుంది.. కట్ చేస్తే.. ఇంట్లో మరుగుదొడ్డి లేదు.. ఊరి బయటకు ఎక్కడికో వెళ్లాలి... ఆ మురుగునీటితోనే అన్ని కార్యక్రమాలూ జరుగాలి.. నీటి కొరత వల్ల కొన్ని బడులు మూతబడి ఉంటాయి.. పాఠశాలల్లోని టీచర్లు ఈ సమస్యలపై మాట్లాడుతుంటారు..

ఇంకా ఈ డాక్యుమెంటరీలో వెల్లూరు శ్రీనివాసన్ సత్యమేవ జయతేలో వేస్ట్ మేనేజ్‌మెంట్ గురించి మాట్లాడారు. కేరళకు చెందిన పాల్ కల్వర్ట్.. ఎకో-శాన్ టాయిలెట్ డిజైనర్. తన మాటలను కూడా ఇందులో వినవచ్చు. గంట సేపు ఉండే ఈ డాక్యుమెంటరీ వల్ల ఈ రెండింటిపై అవగాహన కలుగడమే కాదు.. మన బాధ్యత ఏంటో గుర్తొస్తుంది.

మీల్ అంటే తమిళంలో తిరిగి పొందడం అని అర్థం. మనం కోల్పోతున్న ప్రకృతిని అచ్చంగా ఆస్వాదించగలిగితే ఎంత బాగుంటుందని ఆలోచించింది. అందుకే విష్ణుప్రియ ఈ డాక్యుమెంటరీకి ఆ పేరు పెట్టింది.

చెత్తను సరిగ్గా పడేయకపోతే.. అది భూమిలో

దేశంలో రోజుకు ఏడు లక్షల టన్నుల చెత్త ఉత్పత్తి అవుతున్నట్లు ఆర్థిక సహకార అభివృద్ధి సంస్థ వెల్లడించింది. అంటే యేటా 2,555 లక్షల టన్నుల పైచిలుకే చెత్త పేరుకుపోతున్నది. ఇందులో ఘన, ద్రవ, వాయు వ్యర్థాలున్నాయి. ఇంత చెత్తలోనూ దాదాపు 50 శాతానికి పైగా అసలు సేకరణే జరుగడం లేదు. ఇందులో తడి, పొడి చెత్తలను వేరు చేస్తే ఘన వ్యర్థాల పరిస్థితి మరీ దారుణం. చాలావరకు నేరుగా భూమిలో వాటిని పడేస్తుండడంతో నేల కలుషితమవుతున్నది. ఫలితంగా జల కాలుష్యంతో పాటు ప్రజల మానసిక స్థితిపైనా, శారీరక ఎదుగుదలపైనా, సామాజిక అంశాలపైనా చెత్త ప్రభావం పడుతున్నది. ఈ చెత్త కలెక్షన్ చూస్తే ఎవరికైనా కండ్లు తిరుగాల్సిందే! దీనికోసం మేధో సంబంధిత వ్యర్థ నిర్మూలన పద్ధతులు చేసి నీటిని కాపాడాలి అంటున్నది విష్ణుప్రియ. మనలాంటి దేశంలో అది మరీ ముఖ్యమంటున్నది.

**కష్టాలు కళ్లారా..**

విష్ణుప్రియ పుట్టింది ముంబైలోని మిడిల్ క్లాస్ ఫ్యామిలీలో. కెన్యాలో పెరిగింది. చెన్నైలో ఆర్కిటెక్ట్ చదివింది. సెలవులు వచ్చాయంటే అమ్మమ్మ ఊరికి వెళ్లేది. అక్కడ వారి జీవితంలో పడే కష్టాలను కళ్లారా చూసింది. ఒకరోజు ఫ్రెండ్స్‌తో చాట్ చేస్తున్నప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్ గురించిన చర్చ వచ్చింది. చాలా స్కూళ్లల్లో కనీస సౌకర్యాలు లేవని తెలిసింది. చాలా టాయిలెట్స్ నీళ్లు లేక మూతబడిపోయాయి. దీనివల్ల అమ్మాయిలకు పీరియడ్స్ సమయంలో ఇబ్బంది ఉంటుందనే విషయం అర్థమైంది. చాలామంది అమ్మాయిలు ఈ కారణంగానే ఆ రోజుల్లో స్కూల్స్ మానేస్తున్నారు. చిన్న వయసులోనే గ్రామాల్లో ఆడపిల్లలు చనిపోతున్నారన్న విషయం తెలిసి ఆశ్చర్యానికి లోనైంది. సరైన టాయిలెట్స్ నిర్మాణం జరుగకపోవడం వల్ల వాళ్లు అనారోగ్యాల బారిన పడి చనిపోతున్నారని తెలుసుకొని బాధపడింది. అందుకే గవర్నమెంట్ స్కూల్స్‌ని దత్తత తీసుకోవాలనుకున్నది. అందులో తక్కువ నీరు ఉపయోగమయ్యేలా

# నేచురల్ హెయిర్ కలర్స్



హెయిర్‌డైస్ వేసుకున్నప్పుడు అవి జుట్టుకు సరిపడకపోవడం, కేశాల సహజమైన కాంతి కోల్పోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతుంటాయి. వీటికి విరుగుడుగా శిరోజాలకు ఆరోగ్యాన్ని, సహజమైన రంగును ఇచ్చేవి ఉన్నాయి. వాటిలో...

బ్రౌన్ కలర్ రావాలంటే...

టేబుల్ స్పూన్ కాఫీ గింజలు లేదా పొడిని కప్పు నీటిలో వేసి బాగా మరిగించి 20 నిమిషాల సేపు చల్లారనివ్వాలి. జుట్టు కాస్త నలుపు రంగు రావాలంటే కాఫీ డికాషన్‌లో పావు టీ స్పూన్ లవంగాల పొడిని కూడా కలిపి మరిగించాలి. ఈ డికాషన్‌ని వడకట్టి, తలకు షాంపూతో స్నానం చేశాక ఈ మిశ్రమాన్ని జుట్టుకంతా పట్టించాలి. 20 నిమిషాల తర్వాత జుట్టును కడిగేసుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే జుట్టు రంగు, ఆరోగ్యం మెరుగుపడుతుంది. డైస్ వాడకం వల్ల కేశాలకు కలిగే హాని కూడా తగ్గుతుంది.

బీట్‌రూట్‌ను పేస్ట్ చేసి, నీళ్లలో కలిపి మరిగించాలి. చల్లారిన తర్వాత వడకట్టిన నీటిని రాత్రి పడుకోబోయేముందు మాడుకు పట్టించి, వేళ్లతో మసాజ్ చేసుకోవాలి. మరుసటిరోజు ఉదయం తలస్నానం చేయాలి. వారానికి రెండు సార్లు ఇలా చేస్తూ ఉంటే కురులకు కొద్దిగా పర్పుల్ కలర్ వస్తుంది. హెయిర్ కలర్స్ వాడే యువతరపు జుట్టుకు ఇది మంచి ఆప్షన్. చుండ్రు సమస్య కూడా తగ్గిపోతుంది. ముదురు రంగు బంతిపూలను రెండు కప్పుల నీళ్లలో వేసి, కప్పు మిశ్రమం అయ్యేవరకు మరిగిం చాలి. ఈ నీటిని మాడునుంచి శిరోజాలకు పూర్తిగా పట్టించాలి. గంట తర్వాత శుభ్రపరుచుకోవాలి. తలలో అక్కడక్కడా తెల్లబడిన వెంట్రుకలు ఎర్రగా అవుతాయి. డై వాడేవారి జుట్టు పొడిబారి వెంట్రుకలు బిరుసు అవుతుంటాయి. నివారణకు టేబుల్ స్పూన్ పెరుగులో పెసరపిండి కలిపి, రోజంతా అలాగే ఉంచాలి. తర్వాత రోజు మిశ్రమాన్ని మాడుకు, శిరోజాలకు పట్టించి, గంట తర్వాత తలస్నానం చేయాలి. ఇలా వారానికి ఒకసారి చేస్తే హెయిర్ డై/కలర్‌లలో ఉండే రసాయనాల ప్రభావం తగ్గడమే కాకుండా వెంట్రుకలు మృదువుగా అవుతాయి.

## కూరగాయలతో పచ్చడి




**కావల్సినవి:** క్యారెట్, క్యాప్సికం, ఉల్లిపాయ – ఒక్కోటి చొప్పున, క్యాబేజీ తరుగు – రెండు పెద్ద చెంచాలు, పచ్చిమిర్చి – ఐదు, వెల్లుల్లి తరుగు – పెద్ద చెంచా, ఆవనూనె – పావుకప్పు, ఉప్పు– తగినంత, ఆవపిండి – రెండు చెంచాలు, ఎండుమిర్చి – మూడు, నిమ్మకాయ – ఒకటి, ఆవాలు – చెంచా.

తయారీ: క్యారెట్, క్యాప్సికం, ఉల్లిపాయని సన్నగా తరిగి ఈ ముక్కలకు క్యాబేజీ కూడా కలపాలి. వీటిపై ఆవపిండీ, తగినంత ఉప్పూ వేసి మరోసారి కలపాలి. తరవాత నిలువుగా తరిగిన పచ్చిమిర్చి ముక్కలు వేయాలి. ఇప్పుడు బాణలిలో నూనె వేడిచేసి ఆవాలూ, ఎండుమిర్చీ, వెల్లుల్లి ముక్కలు వేయించి.. ఈ కూరముక్కలపై వేయాలి. చివరగా నిమ్మరసం కలిపితే చాలు. ఇందులో పచ్చిమిర్చి వేస్తాం

# హెల్త్ బిట్స్

హెల్త్ బిట్స్ అధిక రక్తపోటు ఉన్నవాళ్లు ఆపిల్, అరటిపండ్లు తింటే మంచిదట. 'ఫ్రాంటియర్స్ ఇన్ న్యూట్రిషన్' అనే జర్నల్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం ఈ విషయం వెల్లడించింది. వారంలో మూడు నుంచి ఆరుసార్లు ఆపిల్ గానీ లేదంటే అరటిపండ్లుగానీ తిన్నవారు అన్ని రకాలైన కారణాల వల్ల మరణించే ముప్పు 40 శాతం వరకు తక్కువగా ఉందట.

%ఖీుఎవఎశీశీని



**బీపీకి మంచి పండ్లు**

అధిక రక్తపోటు ఉన్నవాళ్లు ఆపిల్, అరటిపండ్లు తింటే మంచిదట. 'ఫ్రాంటియర్స్ ఇన్ న్యూట్రిషన్' అనే జర్నల్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం ఈ విషయం వెల్లడించింది. వారంలో మూడు నుంచి ఆరుసార్లు ఆపిల్ గానీ లేదంటే అరటిపండ్లుగానీ తిన్నవారు అన్ని రకాలైన కారణాల వల్ల మరణించే ముప్పు 40 శాతం వరకు తక్కువగా ఉందట. అయితే దీనికి కారణం ఏంటనేది మాత్రం పరిశోధకులు ఇదమిత్థంగా తేల్చలేదు. కాకపోతే అరటిపండ్లలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గించడంలో దోహదపడుతుంది. కాగా పియర్స్, ద్రాక్ష, అనాస పండ్ల నుంచి ఇలాంటి ప్రయోజనాలు దక్కవట.

**వీరికి నాక్టూరియా సమస్య**

ఇప్పుడు ఎక్కువసేపు టీవీలు, స్మార్ట్‌ఫోన్లలో వీడియోలు చూసేవాళ్లే కనిపిస్తున్నారు. అయితే రోజుకు అయిదు గంటలకంటే ఎక్కువ వీడియోలు చూసేవాళ్లలో%ా% రాత్రిళ్లు తరచుగా మూత్రానికి వెళ్లాల్సి వచ్చే నాక్టూరియా అనే సమస్య తలెత్తుతుందట. ఇది రాత్రి నిద్రకు ఆటంకం కలిగించడమే కాకుండా అధిక రక్తపోటు, గుండె కవాటాల వ్యాధుల ముప్పును పెంచుతుందట. టీవీలు, వీడియోలు చూడటానికి నాక్టూరియాకు మధ్య సంబంధం ఏంటనేది తెలియదు. ఎక్కువసేపు తెరలకు అతుక్కుపోయి కూర్చోవడం టైప్ 2 డయాబెటిస్ ముప్పును పెంచుతుంది. నాక్టూరియా ముప్పు కారకాల్లో టైప్ 2 డయాబెటిస్ ఒకటి కావడం గమనార్హం. అంతేకాకుండా వీడియోలు చూస్తూ నీళ్లు, ఇతర పానీయాలు తీసుకుంటూ ఉంటారు. ఇది కూడా తరచుగా మూత్రానికి దారితీస్తుందని పరిశోధకులు వెల్లడించారు. ఈ అధ్యయనం 'న్యూరోయూరాలజీ అండ్ యూరోడైనమిక్స్'లో ప్రచురితమైంది. స్క్రీనింగ్ టైం తగ్గించుకోవాలి మరి!

# తిన్న ఆహారం జీర్ణం కాలేదా ? ఈ చిట్కాలు పాటించండి..!



తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే ఎవరికైనా ఇబ్బందిగానే ఉంటుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం వంటి సమస్యలు అజీర్ణం కారణంగానే వస్తాయి. ఇవి వచ్చాయంటే ఎవరైనా మరిన్ని ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ఈ క్రమంలో కొందరికి జీర్ణాశయంలో మంట పుడుతుంది కూడా. ముఖ్యంగా పొట్ట పై భాగంలో ఇలా అనిపిస్తుంది. కొవ్వు పదార్థాలు, ఫ్రై చేయబడిన ఆహారం, ఇతర జంక్ ఫుడ్స్ తినడం కారణంగా ఎవరికైనా అజీర్ణ సమస్య వస్తుంది. అలాగే వేళ తప్పించి భోజనం చేయడం, మద్యపానం, ధూమపానం, బాక్టీరియా ఇన్‌ఫెక్షన్ తదితర కారణాల వల్ల కూడా కొందరిలో అజీర్ణ సమస్య వస్తుంటుంది. అయితే కింద సూచించిన పలు చిట్కాలు పాటిస్తే అజీర్ణ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. మరి ఆ **చిట్కాలు ఏమిటో ఇప్పుడు చూద్దామా..!**

1. అజీర్ణ సమస్యకు అల్లం చక్కని పరిష్కారాన్ని చూపుతుంది. ఒక గ్లాస్ నీటిలో కొద్దిగా అల్లం ముక్కలు వేసి ఆ నీటిని బాగా మరిగించాలి. అనంతరం అల్లంలో ఉండే సారం ఆ నీటిలోకి చేరుతుంది. అప్పుడు ఆ నీటిని వేడిగా ఉండగానే తాగేయాలి. ఇలా చేయడం వల్ల ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. అజీర్ణ సమస్య బాధించదు. అలాగే అల్లం ముక్కలను దంచి రసం తీసి ఆ రసాన్ని సేవించినా చాలు, సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.
2. ఒక గ్లాస్ నీటిలో కొద్దిగా బేకింగ్ సోడాను కలిపి తాగితే అజీర్ణ సమస్య బాధించదు. నీటికి బదులుగా తేనె, నిమ్మరసంలను కూడా ఉపయోగించవచ్చు.
3. ఒక గ్లాస్ నీటిలో 1 టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్‌ను కలిపి తాగితే అజీర్ణ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. అవసరం అనుకుంటే ఆ మిశ్రమంలో తేనె కూడా కలుపుకోవచ్చు.
4. ఒక గ్లాస్ నీటిలో కొన్ని సోంపు గింజలను వేసి బాగా మరిగించాలి. అనంతరం ఆ నీటిని వడకట్టి వేడిగా ఉండగానే తాగాలి. దీంతో ఆహారం త్వరగా జీర్ణమవుతుంది.
5. గుప్పెడు వాము తీసుకుని అందులో కొంత ఉప్పు వేసి బాగా నలిపి ఆ మిశ్రమాన్ని తినాలి. వెంటనే నీరు తాగాలి. దీంతో గ్యాస్, అసిడిటీ, అజీర్ణం తగ్గుతాయి.





# అమూల్ టర్నోవర్ 59,445 కోట్లు




**న్యూఢిల్లీ-నవభూమి:** అమూల్ పేరుతో పాల ఉత్పత్తులను విక్రయిస్తున్న గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్(జీసీఎంఎంఎఫ్) అంచనాలకు మించి రాణిస్తున్నది. 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.59,445 కోట్ల(7 బిలియన్ డాలర్లు) ఆదాయాన్ని ఆర్జించింది.క్రితం ఏడాది వచ్చిన ఆదాయంతో పోలిస్తే ఎనిమిది శాతం వృద్ధిని నమోదు చేసుకున్నట్లు 50వ వార్షిక సాధారణ సర్వసభ్య సమావేశం అనంతరం వెల్లడించింది. అలాగే గ్రూపు టర్నోవర్ రూ.80 వేల కోట్లు(10 బిలియన్ డాలర్లు)గా నమోదైందని తెలిపింది. 2022-23 ఏడాదికిగాను 72 వేల కోట్లు(9 బిలియన్ డాలర్లు) ఆర్జించింది.ప్రపంచంలో అత్యంత బలమైన ఆహార బ్రాండ్, బలమైన పాల ఉత్పత్తుల బ్రాండ్‌గా అమూల్ ఎదిగింది. రైతులే యజమానిగా ఎదిగిన అమూల్ కో-ఆపరేటివ్ సొసైటీలో 36 లక్షల మంది రైతుల నుంచి రోజుకు 300 లక్షల లీటర్ల పాలను సేకరిస్తున్నది. ఈ సందర్భంగా జీసీఎంఎంఎఫ్ చైర్మన్ శామల్‌భాయ్ పటేల్ మాట్లాడుతూ..జీసీఎంఎంఎఫ్ మరో చారిత్రక మైలురాయికి చేరుకున్నదని, ప్రపంచంలో అత్యంత బలమైన ఆహార పదార్థాల బ్రాండ్‌గా అవతరించిందన్నారు.




# అమాయకులకు శాపంగా టీజీఐఐసీ నిర్లక్ష్యం..

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(టీజీఐఐసీ) నిర్లక్ష్యం కొందరు అమాయకులకు శాపంగా మారుతున్నది. ఏండ్ల క్రితం పరిశ్రమల కోసం సేకరించిన భూములను కూడా టీజీఐఐసీ తన పేర మ్యుటేషన్ చేయించుకోకపోవటంతో నష్టపరిహారం తీసుకున్న పట్టాదార్లు తమ భూములను అమాయకులకు అంటగడుతున్నారు. భూములు కొనుగోలు చేసినవారు వాస్తవం తెలిసిన తర్వాత లబోదిబోమంటున్నారు.

హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఈ తరహా ఘటనలు లెక్కలేనన్ని ఉండొచ్చని అధికారులే అంగీకరిస్తున్నారు. పారిశ్రామిక అవసరాల కోసం రైతుల నుంచి భూములు సేకరించి, మౌలిక సదుపాయాలు కల్పించిన అనంతరం పరిశ్రమలకు విక్రయించడం టీజీఐఐసీ బాధ్యత. రైతుల నుంచి సేకరించిన భూములను నష్టపరిహారం చెల్లించిన వెంటనే టీజీఐఐసీ పేర రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. ఇలా చేయడంవల్ల పట్టాదార్లు ఇతరులకు విక్రయించే అవకాశం ఉండదు. అయితే టీజీఐఐసీకి చెందిన అధికారుల నిర్లక్ష్యం వల్ల చాలా ప్రాంతాల్లో సేకరించిన భూములు ఇంకా పట్టాదార్ల పేర్లతోనే కొనసాగుతుండటంతో వారు క్రయవిక్రయాలు జరుపుతున్నారు. దీనివల్ల కొనుగోలు చేస్తున్న అమాయకులు మోసపోతున్నారు.

ఉదాహరణకు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం రుద్రారంలో వివిధ సర్వే నంబర్లలో దాదాపు 20 ఏండ్ల క్రితం అప్పటి ఏపీఐఐసీ సుమారు 200 ఎకరాల భూములు సేకరించింది. అందులో పావువంతు భూముల్లోనే పరిశ్రమలు ఏర్పాటు కాగా, మిగిలిన భూములు ఖాళీగానే ఉన్నాయి. భూములు సేకరించినా వాటిని పరిశ్రమల పేరుతో గానీ, ఏపీఐఐసీ పేరుతోగానీ రిజిస్ట్రేషన్ చేయించలేదు. దీంతో ఇంకా ఆ భూములు పట్టాదార్ల పేరు మీదే ఉన్నట్టు రికార్డులు చెప్తున్నాయి. దీన్ని ఆసరాగా చేసుకొని కొందరు వాటిని మళ్లీ ఇతరులకు విక్రయించారు.


**చేతులెత్తేసిన టీజీఐఐసీ**

సర్వే నంబరు 81 పరిధిలో ఇటువంటి ఘటన ఒకటి తాజాగా వెలుగుచూసింది. 20 ఏండ్ల క్రితం ఏపీఐఐసీ సేకరించిన భూముల్లో ఆరు ఎకరాల భూమి ఇప్పటికే నలుగురు చేతులు మారింది. తీరా ఐదో వ్యక్తి దాన్ని కొనుగోలు చేసేందుకు ప్రయత్నించగా, టీజీఐఐసీ పేర రిజిస్టర్ అయినట్టు రికార్డులు చూపుతున్నాయి. దీంతో విక్రయానికి ఉంచిన ఆ నాలుగో వ్యక్తి తాను మోసపోయానని లబోదిబోమంటున్నాడు. తాను పట్టాదారు వద్ద భూమి కొనుగోలు చేసినట్టు, తన భూమిని విక్రయించేందుకు ఎన్వోసీ ఇవ్వాలని బాధితుడు టీజీఐఐసీని వేడుకొంటున్నాడు. అధికారులు మాత్రం ఎన్వోసీ ఇచ్చే ఆస్కారం లేదని చేతులెత్తేశారు. ఆ 200 ఎకరాల భూముల్లో ఇలాంటి ఇంకా ఎన్ని ఉన్నాయో తేలాల్సి ఉన్నది.

**స్థానికంగా విచారించుకొని కొనుగోలు చేయాలి: టీజీఐఐసీ**

పారిశ్రామిక ప్రాంతాల్లో భూములు కొనుగోలు చేయాలనుకొనేవారు సమగ్రంగా విచారించుకొని, స్థానికులతో మాట్లాడిన తర్వాతే భూములు కొనుగోలు చేయాలని టీజీఐఐసీ అధికారులు సూచిస్తున్నారు. సిబ్బంది కొరత వల్ల తాము సేకరిస్తున్న భూములను వెంటనే టీజీఐఐసీ పేర రిజిస్ట్రేషన్ చేయించుకోలేకపోతున్నామని, దీన్ని ఆసరాగా చేసుకొని పట్టాదార్లు నష్టపరిహారం తీసుకొని కూడా ఇతరులకు విక్రయించుకొంటున్నట్టు తెలిసిందని చెప్తున్నారు. సేకరించిన భూములను టీజీఐఐసీ పేర మ్యూటేషన్ చేయాల్సిన బాధ్యత రెవెన్యూశాఖపై ఉంటుందని, వాళ్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తాము చేసేదేమీ లేదని స్పష్టంచేస్తున్నారు. మొత్తంగా అధికారుల నిర్లక్ష్యం వల్ల అమాయకులు ఎంతోమంది మోసపోతున్నారు.

## టాప్ 10లో 8 సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1.21 లక్షల కోట్లు వృద్ధి.. రిలయన్స్‌కు భారీగా లబ్ధి..!




**న్యూఢిల్లీ-నవభూమి:** గతవారం స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ టాప్ -10 కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,21,270.83 కోట్లు పెరిగింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా లబ్ధి పొందింది. గతవారం బీఎస్ఈ బెంచ్ మార్క్ 1,027.54 (1.21 శాతం) పాయింట్లు పెరిగింది. శుక్రవారం బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 85,978.25 పాయింట్లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.53,652.92 కోట్లు వృద్ధి చెంది రూ.20, %=o% 20,65,197.60 కోట్లకు చేరింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ. 18,518.57 కోట్లు పుంజుకుని రూ.7,16,333.98 కోట్ల వద్ద నిలిచింది. భారతీ ఎయిర్ టెల్ ఎం-క్యాప్ రూ.13,094.52 కోట్లు వృద్ధితో రూ.9,87,904.63 కోట్లకు చేరుకుంది. ఐటీసీ ఎం-క్యాప్ రూ. 9,927.3 కోట్లు పెరిగి రూ.6,53,834.72 కోట్ల వద్ద ముగిసింది.

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 8,592.96 పుంజుకుని రూ.15,59,052 కోట్లకు చేరుకున్నది. హెచ్డీఎఫ్సీ బ్యాంకు మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.8,581.64 కోట్లు పెరిగి రూ.13,37,186.93 కోట్ల వద్ద నిలిచింది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఎం-క్యాప్ రూ.8,443.87 కోట్లు వృద్ధి చెంది రూ.6,47,616.51 కోట్లకు దూసుకెళ్లింది. ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ.459.05 కోట్ల వృద్ధితో రూ.7,91,897.44 కోట్ల వద్ద ముగిసింది. మరోవైపు ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.23,706.16 కోట్లు పతనమై రూ.9,20,520.72 కోట్లకు పరిమితమైంది. హిందూస్థాన్ యూనీ లివర్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.3,195.44 కోట్లు తగ్గి రూ.6,96,888.77 కోట్లకు చేరుకుంది. గత వారం స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత అత్యంత విలువ గల సంస్థగా రిలయన్స్ మొదటి స్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హిందూస్థాన్ యూనీ లివర్, ఐటీసీ, ఎల్ఐసీ నిలిచాయి.

## రియల్టీ సంస్థలపై రెరా కొరడా..
# ఏడేండ్లలో 35 కోట్ల జరిమానా

**హైదరాబాద్-నవభూమి:** నిబంధనలు ఉల్లంఘించిన రియల్ ఎస్టేట్ సంస్థలపై రెరా కొరడాఝులిపించింది. మార్కెటింగ్ కార్యకలాపాలు, ప్రీలాంచ్ ఆఫర్ల పేరుతో జరుగుతున్న మోసాలపై ఉక్కుపాదం మోపడానికి రెరా పలు కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. పూర్తిస్థాయిలో రెరా ఏర్పాటైన గడిచిన ఏడేండ్లలో ఏకంగా వెయ్యికి పైగా ప్రాజెక్టులపై రూ.36 కోట్ల వరకు జరిమానా విధించింది. వీటిలో ఇప్పటికే రూ.15 కోట్లను ఆయా సంస్థలు చెల్లించాయి కూడా.


ఎనిమిది కంటే ఎక్కువ ప్లాట్లను విక్రయించిన, 600 గజాలు అంతకంటే ఎక్కువ స్థలంలో నిర్మించి విక్రయాలు చేసినా ప్రాజెక్టులు రెరా పరిధిలోకి వస్తాయి. ఇలాంటి సంస్థలు తప్పకుండా రెరా వద్ద నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ రెరా వద్ద నమోదు చేసుకోకుం డానే విక్రయాలు జరిపితే ఆయా ప్రాజెక్టులు చేపట్టిన సంస్థలపై ఈ మండలి భారీస్థాయిలో జరిమానా విధిస్తున్నది.

రెరా నంబర్ లేకుండానే ప్రకటనలు..

రెరా నంబర్ లేకుండానే రియల్ ఎస్టేట్ సంస్థలు భారీ స్థాయిలో వాణిజ్య ప్రకటనలు జారీ చేసిన సంస్థలపై ఫిర్యాదులు అందడంతో వారికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వాణిజ్య ప్రకటనలపై ఖచ్చితంగా రెరా నంబర్ ఉండాల్సిందేనని షరతు విధించింది. దీంతో తమ ప్రకటనల పక్కన రెరా నంబర్‌ను ఖచ్చితంగా ముద్రిస్తున్నాయి.

ప్రీలాంచ్ ఆఫర్లు, ముందస్తుగా ఒప్పందం చేసుకున్న మేరకు ప్లాట్లను అప్పగించకపోవడం, వాటిలో సరైన వసతులు కల్పించకపోయిన ప్రాజెక్టులపై కూడా చర్యలు తీసుకున్నది. ఒక దగ్గర ప్రాజెక్టు నమోదు చేసుకొని..అదే అనుమతితో మరికొన్ని చోట్ల విక్రయాలు చేస్తున్న ప్రాజెక్టులను గుర్తించడానికి ప్రత్యేక వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది.

## హైదరాబాద్ టూ కాశీ యాత్ర టూర్ ప్యాకేజీ.. ఎన్ని రోజులు, ఖర్చు ఎంతంటే..



**న్యూఢిల్లీ-నవభూమి:** తెలంగాణలో స్కూళ్లకు దసరా సెలవులు రానే వచ్చేశాయ్. ఈ క్రమంలో హైదరాబాద్ నుంచి టూర్లకు వెళ్లాలని ప్లాన్ చేసుకునే వారికి ఇది మంచి ఛాన్స్. ఎందుకంటే ఇదే సమయంలో ఇండియన్ రైల్వేస్ ఆధ్వర్యంలోని అదిరిపోయే టూర్ ప్యాకేజీలను అందిస్తోంది. వాటిలో భాగంగా అక్టోబర్ 6, 2024 నుంచిపేరుతో ఒక స్పెషల్ టూర్ మొదలుకానుంది. అయితే టూర్ ఎన్ని రోజులు ఉంటుంది. పిల్లలు, పెద్దలకు ఎంత ఖర్చు అవతుంది. టూర్ ఎన్ని రోజులపాటు ఉంటుందనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

ఈ ట్రెయిన్ టూర్ ప్యాకేజీ పేరు ఈ ప్యాకేజీ 6 రోజుల్లో 5 రాత్రులపాటు కొనసాగుతుంది. ఇది అక్టోబర్ 6, 2024న సికింద్రాబాద్ నుంచి మొదలవుతుంది. దీనిలో మీరు వారణాసి, ప్రయాగ్‌రాజ్ ప్రాంతాలను సందర్శించవచ్చు. ఈ ప్యాకేజీలో మీకు 3 బ్రేక్‌ఫాస్ట్‌లు లభిస్తాయి. ఈ ప్రత్యేక ఎయిర్ టూర్ ప్యాకేజీ గురించి థర్డ్ క్లాస్ ఏసీ ధరలు చూస్తే సింగిల్ బుకింగ్‌పై మీరు రూ. 35,330 చెల్లించాలి. డబుల్ షేరింగ్‌కు రూ. 21,200, ట్రిపుల్ షేరింగ్‌కు రూ. 17,640 ఖర్చు అవుతుంది. దీంతోపాటు 5 ఏళ్ల నుంచి 11 ఏళ్లలోపు పిల్లలకు బెడ్ తీసుకోకుంటే రూ.13,480, 5 ఏళ్ల నుంచి 11 ఏళ్లలోపు పిల్లలకు బెడ్ తీసుకోకుంటే రూ.11,990.

**స్లిపర్ క్లాస్ రేట్లు**

ఇక స్లిపర్ క్లాస్ విషాయానికి వస్తే సింగిల్‌గా ప్రయాణిస్తే మీరు రూ. 21,490 చెల్లించాలి. డబుల్ షేరింగ్‌కు రూ. 16,480, ట్రిపుల్ షేరింగ్‌కు రూ. 15,930 పే చేయాలి. దీంతోపాటు 5 ఏళ్ల నుంచి 11 ఏళ్లలోపు పిల్లలకు బెడ్ తీసుకోకుంటే రూ.12,350, 5 ఏళ్ల నుంచి 11 ఏళ్లలోపు పిల్లలకు బెడ్ తీసుకోకుంటే రూ.10,870 చెల్లించుకోవాలి. ఈ ఎయిర్ టూర్ ప్యాకేజీని బుక్ చేసుకోవాలని ఆలోచిస్తున్నట్లయితే అధికారిక వెబ్‌సైట్‌ని సందర్శించడం ద్వారా మీరు బుక్ చేసుకోవచ్చు.

వారణాసి ప్రాముఖ్యత: వారణాసి భారతదేశంలోని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో గంగా నది ఒడ్డున ఉన్న చాలా అందమైన నగరం. ఇది హిందువులకు చాలా ప్రత్యేకమైన యాత్రాస్థలంగా ప్రసిద్ధి చెందింది. కాశీ విశ్వనాథ ఆలయం 12 జ్యోతిర్లింగాలలో ఒకటి. అస్సీ ఘాట్ మహాకవి తులసీదాస్ మరణించిన ప్రదేశంగా పరిగణించబడుతుంది. ఈ ప్రదేశం దక్షిణ ఘాట్ పర్యాటకులలో అత్యంత ప్రసిద్ధి చెందింది. ఈ ప్రదేశాన్ని చూడటానికి వచ్చే వారి సంఖ్య ప్రతిరోజూ గంటకు పెరుగుతూనే ఉంటుంది. పండుగల సమయాల్లో ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. ఇక్కడ అనేక దేవాలయాలతో పాటు, వారణాసి ఘాట్‌లు, అనేక ఇతర ప్రసిద్ధ ప్రదేశాలు ఉన్నాయి. ఈ ప్రాంతం మిలియన్ల మంది పర్యాటకులను ఆకర్షిస్తుంది. మీరు కూడా మీ కుటుంబంతో కలిసి ఈ ప్రదేశానికి వెళ్లి సందర్శించవచ్చు.

## బీఎస్ఎన్ఎల్ సరికొత్త ప్లాన్.. రూ.345తో 60 రోజుల వ్యాలిడిటీ

**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రభుత్వరంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ మరో ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. 60 రోజుల కాలపరిమితితో రూ.345 ప్రీపెయిడ్ ప్లాన్‌ను తెచ్చింది. ఈ ప్లాన్ కింద రోజుకు 1జీబీ డాటాతోపాటు అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌ను అందిస్తున్నట్లు తెలిపింది.

4జీ సేవలు అందించడానికి సిద్ధమతున్న సంస్థకు ఈ నూతన ప్లాన్‌తో కస్టమర్లకు అధిక ప్రయోజనాలు లభించనున్నాయని తెలిపింది. ఇతర టెలికం సంస్థల కంటే బీఎస్ఎన్ఎల్ టారిఫ్‌లు చాలా తక్కువ స్థాయిలో ఉన్నాయి.

## ఈ వ్యాపారం ఎవర్ గ్రీన్.. రూ.50 వేల పెట్టుబడి, 11 లక్షలకుపైగా లాభం..

**న్యూఢిల్లీ-నవభూమి:** మీరు తక్కువ ఖర్చుతో వ్యాపారాన్ని ప్రారంభించాలని చూస్తున్నారా. అయితే ఈ వార్త మీ కోసమే. ఈరోజు మీకు మంచి వ్యాపారం గురించి తెలియజేస్తాము. దీనిలో మీరు తక్కువ ఖర్చుతో ఈ వ్యాపారాన్ని ప్రారంభించడం ద్వారా ప్రతి నెలా కొంత డబ్బు సంపాదించుకోవచ్చు. ఆ వ్యాపారం ఏంటి, ఎలా ప్రారంభించాలి, ఎంత పెట్టుబడి( అవుతుందనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. ప్రస్తుతం అనేక మంది ప్రజలు ఆవులు, ఆవులు, పిల్లులు, కుక్కలు వంటి పెంపుడు జంతువులను తమ ఇళ్లలో పెంచుకోవడంతోపాటు వాటిని సంరక్షిస్తున్నారు. ఆ క్రమంలో వాటికి ఆహారం ఇవ్వడానికి పెంపుడు జంతువుల ఆహారాన్ని వినియోగిస్తారు

దీంతో ఇప్పుడు పెంపుడు జంతువుల ఆహారానికి మార్కెట్‌లో డిమాండ్ పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మీరు పెంపుడు జంతువుల ఫుడ్ బిజినెస్ చేయడం ద్వారా మంచి లాభాలను పొందవచ్చు. మీరు ఈ వ్యాపారాన్ని ప్రారంభించాలనుకుంటే, ముందుగా పెంపుడు జంతువుల ఆహారం గురించి తెలుసుకోవాలి. ఇందులో ఏ జంతువులకు ఏ రకమైన ఆహారం ఇస్తున్నారో పరిశీలించాలి. దీని గురించి తెలుసుకోవడానికి మీరు ఇప్పటికే మీ నగరం చుట్టూ ఈ వ్యాపారం చేస్తున్న వ్యక్తుల వద్దకు వెళ్లవచ్చు. లేదా ఆన్‌లైన్‌లో కూడా సమాచారం సేకరించుకోవచ్చు. పెంపుడు జంతువుల వ్యాపారాన్ని ప్రారంభించడానికి మీకు కనీసం 30 నుంచి 50 వేల రూపాయల పెట్టుబడి అవసరం. ఈ వ్యాపారాన్ని ప్రారంభించే ముందు మీరు మీ దుకాణాన్ని నమోదు చేసుకోవాలి. దుకాణం లైసెన్స్‌ను కూడా పొందాలి. ఇంటి వద్దనే ఈ వ్యాపారం ప్రారంభించుకోవచ్చు. ఇది కాకుండా పెంపుడు జంతువుల ఆహార ఉత్పత్తి నాణ్యతను నిర్ధారించడానికి మీరు నంబర్, సర్టిఫికేట్‌ను కూడా పొందవలసి ఉంటుంది. ప్రస్తుతం అనేక మంది ఇంట్లో కూర్చుని ఆన్‌లైన్ షాపింగ్ చేయడానికి ఇష్టపడుతున్నారు. ఈ క్రమంలో మీరు మీ పెంపుడు జంతువుల ఆహార ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో కూడా విక్రయించుకోవచ్చు. కాబట్టి మీరు మీ సొంత వెబ్‌సైట్‌ను తెరిచి, మీ ఉత్పత్తులను ప్రచారం చేసుకుని అమ్ముకోవచ్చు.

## ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్.. ఐఫోన్ 16పై ఐసీఐసీఐ బ్యాంక్ ఆఫర్లు



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇటీవల మార్కెట్లోకి అందుబాటులోకి వచ్చిన ఐఫోన్ 16పై ఐసీఐసీఐ బ్యాంక్ కూడా ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నది. ఐఫోన్ 16ని కొనుగోలు చేసినవారికి రూ.5 వేల ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్ అందుకోవచ్చునని తెలిపింది. అలాగే ఈఎంఐ ఆప్షన్‌లో నెలకు రూ.2,497 చెల్లించి ఈ ఫోన్‌ను కొనుగోలు చేయవచ్చునని సూచించింది.

ఈ ఆఫర్లు డిసెంబర్ 31 వరకు మాత్రమే అందుబాటులో ఉండనున్నాయని పేర్కొంది. పాత ఐఫోన్ కలిగివున్నవారు అప్‌గ్రేడ్‌తో ఐఫోన్ 16ని కొనుగోలు చేసిన వారికి క్యాష్‌బ్యాక్‌తోపాటు వడ్డీరహిత ఈఎంఐని ఎంచుకోవచ్చునని సూచించింది.ఈ ఆఫర్ కేవలం ఐఫోన్ 16 ప్రొ మ్యాక్స్, ఐఫోన్ 16 ప్రొ, ఐఫోన్ 16 ప్లస్, ఐఫోన్ 16 మాడళ్లకు వర్తించనున్నది. ఈ-కామర్స్ సంస్థలైన అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లతోపాటు ఆఫ్‌లైన్ స్టోర్లు అప్‌ట్రానిక్స్, యూనికార్న్, క్రోమా, రిలయన్స్, విజయ సేల్స్, సంగీత మొబైల్స్‌లో లభించనున్నది.

## నూతన కార్ల సందడి.. వచ్చే నెలలో ఐదు మాడళ్లు విడుదల




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రస్తుత పండుగ సీజన్‌లో కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి ఆటోమొబైల్ సంస్థలు సరికొత్త మాడళ్లను అందుబాటులోకి తీసుకురాబోతున్నాయి. ఇప్పటికే ప్రతి నెలలో అర డజన్‌కు పైగా మాడళ్లను విడుదల చేస్తున్న సంస్థలు..వచ్చే నెలలోనూ ఇదే ట్రెండ్‌ను కొనసాగిస్తూ ఐదు మాడళ్లను విడుదల చేయడానికి సిద్ధమవుతున్నాయి. వీటిలో కియా, నిస్సాన్, బీవైడీ, మెర్సిడెజ్ బెంజ్‌లు ఉన్నాయి. ఈ వివరాలు..

కియా నుంచి రెండు మాడళ్లు

కొరియాకు చెందిన వాహన సంస్థ కియా.. దేశీయ మార్కెట్లోకి నయా కార్నివాల్‌ను విడుదల చేయబోతున్నది. వచ్చే నెల 3న మార్కెట్లోకి విడుదల చేస్తున్న ఈ కారు ధర రూ.50 లక్షల స్థాయిలో ఉంటుందని అంచనా. 2.2 లీటర్ 4-సిలిండర్ డీజిల్ ఇంజిన్‌తో తయారైన ఈ కారు 193 బీహెచ్‌పీల శక్తినివ్వనున్నది. దీంతోపాటు మరో ఈవీ మాడల్‌ను కూడా అందుబాటులోకి తీసుకురాబోతున్నది. 99.8 కిలోవాట్ల బ్యాటరీతో తయారు చేసిన ఈవీ 9లో ఆరుగురు కూర్చోవడానికి వీలుండే విధంగా డిజైన్ చేసింది. సింగిల్ చార్జింగ్‌తో 561 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది. కేవలం 24 నిమిషాల్లోనే 10 శాతం నుంచి 80 శాతం వరకు చార్జింగ్‌కానున్నది.

**నిస్సాన్ మ్యాగ్నైట్ ఫెసిలిఫ్ట్**

వచ్చే నెల 4న మ్యాగ్నైట్ ఫెసిలిఫ్ట్ మాడల్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నది నిస్సాన్ ఇండియా. దేశీయ మార్కెట్‌తోపాటు ఇతర దేశాలకు అనుగుణంగా లెఫ్ట్-హ్యాండ్ డ్రైవ్ వెర్షన్ కూడా తీసుకురాబోతున్నది.

**బీవైడీ ఈమ్యాక్స్ 7**

చైనాకు చెందిన ఈవీల తయారీ సంస్థ బీవైడీ మరో మాడల్‌ను దేశీయ మార్కెట్లోకి విడుదల చేయబోతున్నది. వచ్చే నెల 8న ఈమ్యాక్స్ 7 మాడల్‌ను అందుబాటులోకి తెస్తున్నది. అడాస్ సూట్, ప్రీమియం స్విచ్‌గేర్, సాఫ్ట్-టచ్ మెటిరీయల్స్, లగ్జరీ లుక్‌తో తీర్చిదిద్దింది. రెండు రకాల్లో లభించనున్న ఈ కారులో 55.4 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన మాడల్ 420 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనుండగా, 71.8 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన మాడల్ 530 కిలోమీటర్లు ఇవ్వనున్నది.

**మెర్సిడెజ్ బెంజ్ ఈ-క్లాస్**

జర్మనీకి చెందిన విలాసవంతమైన కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్ బెంజ్ ఈ-క్లాస్ ఎల్‌డబ్ల్యూబీ మాడల్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. 14.4 ఇంచుల సెంట్రల్ టచ్‌స్క్రీన్‌తోపాటు 12.3 ఇంచుల ప్యాసింజర్ టచ్‌స్క్రీన్, 4డీ సరౌండింగ్ సౌండ్ సిస్టమ్ కలిగిన ఈ మాడల్‌ను 2.0 లీటర్ల పెట్రోల్ ఇంజిన్‌తో తయారు చేసింది.

## ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లోఐడీఎఫ్‌సీ విలీనం




**న్యూఢిల్లీ-నవభూమి:** ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో ఐడీఎఫ్‌సీ విలీనానికి ఇరు సంస్థల బోర్డులు ఆమోదం తెలిపాయి. ఈ విలీనం అక్టోబర్ 1 నుంచి అమలులోకి రానున్నది.

ఈ విలీనానికి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, చెన్నై బెంచ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఐడీఎఫ్‌సీ లిమిటెడ్ వాటాదారులకు రూ.10 ముఖ విలువ కలిగిన 100 ఈక్విటీ షేర్లకుగాను ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌నకు చెందిన 155 ఈక్విటీ షేర్లు లభించనున్నాయి.



## సిరియాపై అమెరికా వైమానిక దాడులు.. 37 మంది ఉగ్రవాదులు హతం..!



**న్యూఢిల్లీ–నవభూమి:** సిరియాలో అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. దాడుల్లో ఇస్లామిక్ స్టేట్ గ్రూప్, అల్‌ఖైదాకు చెందిన 37 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. పలు ఉగ్రవాద స్థావరాలపై దాడులు జరిపినట్లు అమెరికా సైన్యం ప్రకటించింది. వాయువ్య సిరియాపై దాడి చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఇందులో అల్‌ఖైదాతో అనుబంధం ఉన్న హుర్రాస్ అల్ దిన్ గ్రూప్ అగ్రనేతతో పాటు మరో ఎనిమిదిపై దాడి చేసినట్లు జరిగినట్లు తెలిపింది. టాప్ ఉగ్రవాది స్థానిక ఉగ్రవాద కార్యకలాపాలకు పర్యవేక్షిస్తుంటాడని చెప్పింది. అలాగే, సెంట్రల్ సిరియాలోని ఐసిస్ శిక్షణా శిబిరంపై సైతం సైనిక దాడి చేసినట్లు తెలిపింది. ఈ ఘటనలో 28 మంది హతమయ్యారని.. ఇందులో నలుగురు సిరియా నేతలు ఉన్నారని చెప్పింది.అమెరికా ప్రయోజనాలతో పాటు మిత్రదేశాలు, భాగస్వాములకు వ్యతిరేకంగా కార్యకలా పాలను అడ్డుకునేందుకు వైమానిక దాడి నిర్వహించినట్లు చెప్పుకొచ్చింది. దాదాపు 900 మంది అమెరికా సైనికులను సిరియాలో అమెరికా మోహరించింది. యూఎస్ దళాలు ఈశాన్య సిరియాలోని కుర్దిష్ నేతృత్వంలోని సిరియన్ డెమొక్రటిక్ దళాలకు సలహాలు ఇవ్వడంతో పాటు సహాయం చేయనున్నాయి. ఇప్పటికే గాజా, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు దిగుతున్నది. దీంతో పశ్చిమాసియాలో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. హమాస్, ఇజ్బొల్లాను అంతమొందించడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తున్నది.

## ఉచితాలతో ఓట్ల వేట



**చండీగఢ్–నవభూమి:** ప్రజలను ఆకర్షించి ఓట్లు వేయించుకోవడమే లక్ష్యంగా హామీలు ఇచ్చే విధానాన్ని కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తున్నది. కర్ణాటకలో ఐదు గ్యారెంటీల పేరుతో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఆరు గ్యారెంటీలు ఇచ్చి విజయం సాధించింది. ఇప్పుడు హర్యానాలో మరో అడుగు ముందుకేసి ఏడు గ్యారెంటీలను ప్రకటించింది. కర్ణాటకలో ఇటీవల లోక్‌సభ ఎన్నికల వేళ ఐదు గ్యారెంటీల అమలు ప్రారంభించిన కాంగ్రెస్ సర్కారు ఇప్పుడు వాటికి నిధులు ఎలా సమీకరించాలో తెలియక నానాపాట్లు పడుతున్నది.

గ్యారెంటీలు ఎత్తేయాలని ఆ పార్టీ నేతలే డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఒకటీ రెండు గ్యారెంటీల మినహా మిగతా వాటి ఊసే ఎత్తడం లేదు. ఈ రెండు రాష్ట్రాలకు గ్యారెంటీలు భారంగా మారినా, ఇవి అమలు చేయడం కష్టమని తెలిసినా హర్యానాలో మరిన్ని ఎక్కువ హామీలను ప్రకటించింది. అక్టోబరు 5న జరగనున్న హర్యానా అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటికే ఏడు గ్యారెంటీలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ శనివారం పూర్తి స్థాయి మ్యానిఫెస్టో ప్రకటించింది. ఇందులో భారీగా హామీలు గుప్పించింది.

**ప్రధాన హామీలివే..**

ఏడు గ్యారెంటీలు, మేనిఫెస్టోలో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చింది. ప్రతి కుటుంబానికి నెలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం, 18–60 ఏండ్ల మధ్య వయసు మహిళలకు నెలకు రూ.2 వేల ఆర్థిక సాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్లు, పేద కుటుంబాలకు 200 గజాల స్థలంలో రెండు గదుల ఇల్లు, యువతకు 2 లక్షల శాశ్వత ఉద్యోగాలు, పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, కులగణన, పాత పింఛన్ విధానం అమలు వంటివి కాంగ్రెస్ హామీల్లో ప్రధానమైవి.

## కొత్త పార్టీ నాయకుడెవరనే దానిపై ప్రశాంత్ కిషోర్ ట్విస్ట్




**న్యూఢిల్లీ–నవభూమి:** జన్ సురాజ్ నేత, ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు సిద్ధమయ్యారు. కొత్త పార్టీ పేరు, నాయకత్వం తదితర వివరాలను అక్టోబర్ 2వ తేదీన ప్రకటిస్తామని తెలిపారు. 2022 అక్టోబర్ 2న 'జన్ సురాజ్' పేరుతో ఆయన ప్రారంభించిన యాత్ర రెండేళ్ల పూర్తి చేసుకోనున్న సందర్భంగా పాట్నాలో ఆదివారంనాడు జరిగిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలు నాయకత్వ బాధ్యతలు స్వీకరించడానికి సిద్ధం కావాలని సూచించారు.కొత్త పార్టీకి తాను నాయకుడిని కాదని, అలా ఉండాలని తాను ఎన్నడూ అనుకోలేదని ప్రశాంత్ కిషోర్ మరో ట్విస్ట్ ఇచ్చారు. ప్రజలే నాయకత్వ బాధ్యతలు స్వీకరించడానికి ఇదే సరైన తరుణమని అన్నారు. 2022 మే 5న జన్ సురాజ్ జర్నీ మొదలవుతోందని తాను ప్రకటించానని, మూడు ప్రధాన ఉద్దేశాలతో జన్ సురాజ్ యాత్ర చేపట్టడం, దాని గురించి చర్చించడం జరిగిందని అన్నారు. 2.5 ఏళ్ల పాటు సాగిన ప్రయాణం అక్టోబర్ 2వ తేదీన కీలక మైలురాయికి చేరుకోనుందన్నారు. ఇంతవరకూ సాగించిన ప్రయత్నాల ఫలితంగా జన్ సురాజ్ అక్టోబర్ 2న కొత్త రాజకీయ పార్టీగా అవతరించనుందని తెలిపారు.జన్ సురాజ్ యాత్రను తాను 3 ప్రధాన లక్ష్యాలతో చేపట్టి ప్రజల వద్దకు తీసుకువెళ్లినట్టు ప్రశాంత్ కిషోర్ చెప్పారు. రాష్ట్ర ప్రజలు, వారి చిన్నారుల జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవడం మొదటిదని, ఇందుకోసం గ్రామగ్రామానికి వెళ్లి వారిని చైతన్యవంతులను చేశామని చెప్పారు. తప్పుదారి పట్టించే నేతలకు ఓటు వేయరాదని ప్రజల్లో అవగాహన కల్పించడం రెండో ఉద్దేశమన్నారు. బీహార్ ప్రగతికి పనిచేయడం మూడో ఉద్దేశమని చెప్పారు. విద్య, వ్యవసాయం, ఉద్యోగితపై దృష్టి పెట్టి 8,500 పంచాయితీల అభివృద్ధికి వ్యూహాలను రూపొందించడం ద్వారా టాప్–10 రాష్ట్రాల్లో బీహార్ నిలిచేలా చేయాలనేది తమ ఉద్దేశమని చెప్పారు. ఈ మూడు ఉద్దేశాలతో 2022 అక్టోబర్ 2న వెస్ట్ చంపరాన్‌లోని గాంధీ ఆశ్రమం నుంచి తమ యాత్ర ప్రారంభించామని, ఇందుకోసం ఇన్ని కిలోమీటర్లు తిరగాలని కానీ, ఇన్ని రోజులు పర్యటించాలని కానీ తాను అనుకోలేదని చెప్పారు. తమ లక్ష్య సాధనలో భాగంగా బీహార్‌లోని 60 శాతం ప్రాంతాల్లో పర్యటించామని, తదుపరి యాత్ర కూడా కొనసాగుతుందని తెలిపారు.

## ప్రసంగిస్తూ స్పృహ కోల్పోయిన ఖర్గే.. మోదీని గద్దె దించే వరకు చనిపోనని శపథం

**న్యూఢిల్లీ–నవభూమి:** జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాన పార్టీలు జోరు పెంచాయి. అయితే.. కతువా జిల్లాలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అనూహ్య ఘటన జరిగింది. వేదికపై ప్రసంగిస్తుం డగా కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అస్వస్థతకు గురయ్యారు. ప్రసంగిస్తున్న సమయంలో అదుపు తప్పి పడబోయారు. అప్రమత్తమైన భద్రత సిబ్బంది, నేతలు ఆయన పడిపోకుండా అడ్డుకున్నారు.వెంటనే నీరు తాగించారు. అస్వస్థకు గురైనా ఖర్గే తన ప్రసంగాన్ని మాత్రం ఆపలేదు. పార్టీ నేతలు ఆయనను పట్టుకుని నిలబడి ఉండగా.. ప్రసంగాన్ని కొనసాగించారు. "జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను తిరిగి తీసుకువస్తాం. అందుకోసం పోరాడుతూనే ఉంటాం. ఎనిమిది పదుల వయసులో ఉన్న నేను.. అప్పుడే చనిపోను. మోదీ సర్కార్‌ను గద్దె దించే వరకు అలసిపోను. అప్పటివరకు బతికే ఉంటా" అని పేర్కొన్నారు.ఖర్గే అస్వస్థకు గురైన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన కాంగ్రెస్ అధిష్టానం కశ్మీర్ నేతలను అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ప్రసంగం అనంతరం అధినేతను ఆసుపత్రికి తరలించారు. నిపుణులైన వైద్య బృందం ఆధ్వర్యంలో ప్రస్తుతం ఖర్గే చికిత్స పొందుతున్నారు.

# ఈ వ్యాపారం ఎవర్ గ్రీన్.. రూ.50 వేల పెట్టుబడి, 11 లక్షలకుపైగా లాభం..



**న్యూఢిల్లీ–నవభూమి:** మీరు తక్కువ ఖర్చుతో వ్యాపారాన్ని ప్రారంభించాలని చూస్తున్నారా. అయితే ఈ వార్త మీ కోసమే. ఈరోజు మీకు మంచి వ్యాపారం గురించి తెలియజేస్తాము. దీనిలో మీరు తక్కువ ఖర్చుతో ఈ వ్యాపారాన్ని ప్రారంభించడం ద్వారా ప్రతి నెలా కొంత డబ్బు సంపాదించుకోవచ్చు. ఆ వ్యాపారం ఏంటి, ఎలా ప్రారంభించాలి, ఎంత పెట్టుబడి అవుతుందనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. ప్రస్తుతం అనేక మంది ప్రజలు ఆవులు, ఆవులు, పిల్లులు, కుక్కలు వంటి పెంపుడు జంతువులను తమ ఇళ్లలో పెంచుకోవడంతోపాటు వాటిని సంరక్షిస్తున్నారు. ఆ క్రమంలో వాటికి ఆహారం ఇవ్వడానికి పెంపుడు జంతువుల ఆహారాన్ని వినియోగిస్తారుదీంతో ఇప్పుడు పెంపుడు జంతువుల ఆహారానికి మార్కెట్‌లో డిమాండ్ పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మీరు పెంపుడు జంతువుల ఫుడ్ బిజినెస్ చేయడం ద్వారా మంచి లాభాలను పొందవచ్చు. మీరు ఈ వ్యాపారాన్ని ప్రారంభించాలనుకుంటే, ముందుగా పెంపుడు జంతువుల ఆహారం గురించి తెలుసుకోవాలి. ఇందులో ఏ జంతువులకు ఏ రకమైన ఆహారం ఇస్తున్నారో పరిశీలించాలి. దీని గురించి తెలుసుకోవడానికి మీరు ఇప్పటికే మీ నగరం చుట్టూ ఈ వ్యాపారం చేస్తున్న వ్యక్తుల వద్దకు వెళ్లవచ్చు. లేదా ఆన్‌లైన్‌లో కూడా సమాచారం సేకరించుకోవచ్చు. పెంపుడు జంతువుల వ్యాపారాన్ని ప్రారంభించడానికి మీకు కనీసం 30 నుంచి 50 వేల రూపాయల పెట్టుబడి అవసరం. ఈ వ్యాపారాన్ని ప్రారంభించే ముందు మీరు మీ దుకాణాన్ని నమోదు చేసుకోవాలి. దుకాణం లైసెన్స్‌ను కూడా పొందాలి. ఇంటి వద్దనే ఈ వ్యాపారం ప్రారంభించుకోవచ్చు. ఇది కాకుండా పెంపుడు జంతువుల ఆహార ఉత్పత్తి నాణ్యతను నిర్ధారించడానికి మీరు %+ూ% నంబర్, %×ూ% సర్టిఫికేట్‌ను కూడా పొందవలసి ఉంటుంది. ప్రస్తుతం అనేక మంది ఇంట్లో కూర్చుని ఆన్‌లైన్ షాపింగ్ చేయడానికి ఇష్టపడుతున్నారు. ఈ క్రమంలో మీరు మీ పెంపుడు జంతువుల ఆహార ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో కూడా విక్రయించుకోవచ్చు. కాబట్టి మీరు మీ సొంత వెబ్‌సైట్‌ను తెరిచి, మీ ఉత్పత్తులను ప్రచారం చేసుకుని అమ్ముకోవచ్చు.అదనంగా మీరు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి వెబ్‌సైట్‌లలో మీ పెంపుడు జంతువుల ఆహార ఉత్పత్తులను జాబితా చేసి విక్రయించుకోవచ్చు. ఈ వ్యాపారం ద్వారా మీరు మొదట్లో సులభంగా నెలకు 50 వేల నుంచి లక్ష వరకు సంపాదించవచ్చు. ఆ క్రమంలో సేల్స్ ఇదే విధంగా కొనసాగితే ఏడాదికి 12 లక్షలకుపైగా దక్కించుకోవచ్చు. మీ వ్యాపారం పెరిగే కొద్దీ లాభాలు కూడా క్రమంగా పెరుగుతాయి. ప్రతి సీజన్‌లోనూ వీటికి డిమాండ్ ఉంటుంది. ఇందులో మొక్కజొన్న పొట్టు, గోధుమ రవ్వ, గింజలు, కేక్, గడ్డి మొదలైన వ్యవసాయ పదార్థాలను ఉపయోగించి పశుగ్రాసాన్ని తయారు చేసుకోవచ్చు.

**రుణ సౌకర్యం**

అనేక రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం ఉపాధి కోసం రుణాలు అందజేస్తున్నాయి. మీరు ఈ వ్యాపారం కోసం లోన్ కూడా తీసుకోవచ్చు. ఇది కాకుండా ప్రధాన మంత్రి ముద్రా యోజన కింద రూ. 10 లక్షల వరకు రుణం తీసుకోవచ్చు. మేత రుబ్బేందుకు మేత గ్రైండర్ మిషన్, పశువుల దాణా యంత్రం, మిక్సర్ మిషన్, మేత తూకం వేయడానికి వెయిట్ మెషిన్ అవసరమవుతాయి.

# లడ్డూ ఇష్యూ : సుప్రీంకోర్టు మీదనే అందరి చూపు



**న్యూఢిల్లీ–నవభూమి:** గత కొద్ది రోజులుగా ఏపీతో పాటు దేశాన్ని అట్టుడికిస్తున్న తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ విషయం మీద చర్చ అదే స్థాయిలో ఏపీలో పెద్ద ఎత్తున సాగుతున్న రాజకీయ రచ్చ అందరికీ తెలిసిందే. మరో వైపు చూస్తే ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల మనోభావాలు ఇందులో ఇమిడి ఉన్నాయి. ఒక విధంగా చెప్పాలీ అంటే తిరుమల లడ్డూ అన్నది ఏపీకి పరిమితం అయినది కాదు, ఇది దేశవ్యాప్తంగా ఉన్న భక్తులకు సంబంధించినది అని చూడాల్సి ఉంది. అందుకే సుప్రీంకోర్టు ఈ విషయంలో ఏమి చెబుతుంది అన్న ఆసక్తి ఉత్కంఠ సర్వత్రా ఉంది. శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయంలో కల్తీ జరిగింది అని వస్తున్న ఆరోపణలు నిగ్గు తేల్చాల్సి ఉందని అందుకే తటస్థ వ్యవస్థతో దీని మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని కోరుతూ తమిళనాడుకు చెందిన కేంద్ర మాజీ మంత్రి సుబ్రహ్మణ్య స్వామి దీని మీద పిటిషన్ దాఖలు చేశారు వాస్తవాలు అన్నీ వెలికి రావాలంటే సుప్రీంకోర్టు జడ్జి కానీ హై కోర్టు కి చెందిన సీనియర్ జడ్జి కానీ ఈ కేసుని టేకప్ చేయాలని కోరింది. వారి ఆధ్వర్యంలో ఈ కేసుని విచారించి పూర్తి నివేదికను అందించాలని స్వామి కోరుతున్నారు. అదే విధంగా టీటీడీ చైర్మన్ గా నాలుగేళ్ల పాటు పనిచేసిన వైవీ సుబ్బారెడ్డి కూడా ఇదే అంశం మీద్ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఫైల్ చేశారు. ఈ కేసు విషయంలో సీబీఐ కానీ లేక న్యాయ విచారణ కానీ జరిపితేనే వాస్తవాలు బయటకు వస్తాయని ఆయన అంటున్నారు. సుదర్శన్ న్యూస్ టీవీ ఎడిటర్ సురేష్ ఖండేరావ్ చవాంకే ఈ అంశంపై రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి లేదా రిటైర్డ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని కమిటీతో దర్యాప్తు చేయాలని కోరుతూ ఒక పిటిషన్‌ను దాఖలు చేశారు. విశేషాలతో ఐపీఎల్ లో ఓ కొత్త శకం మరో వైపు చూస్తే ఈ కేసులో పిటిషన్ దాఖలు చేసిన చరిత్రకారుడు విక్రమ్ సంపత్ ఆధ్యాత్మిక ఉపన్యాసకుడు దుష్యంత్ శ్రీధర్ దేవాలయాలపై ప్రభుత్వంతో పాటు అధికారిక పట్టును తొలగించాలని కోరుతున్నారు. ప్రభుత్వ సంస్థలు నిర్వహించే హిందూ దేవాలయాల్లో జవాబుదారీతనం ఏర్పాటు చేయాలని వీరిద్దరూ కోరుతున్నారు. ఇక ఈ ఈ కేసుకు సంబంధించి అయిదు పిటిషన్లని కూడా పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఈ నెల 30న ఈ అంశం మీద విచారణ జరపనుంది. న్యాయమూర్తులు బిఆర్ గవాయ్, కెవి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసుని విచారించనుంది. సుప్రీంకోర్టు ఈ విషయంలో ఏమి చెబుతుంది అన్నది ఇపుడు ఇంట్రెస్టింగ్ మ్యాటర్. ఇదిలా ఉంటే తిరుపతి లడ్డూ ప్రసాదం కల్తీ విషయంలో ఏపీ ప్రభుత్వం ఇప్పటికే సిట్ ని నియమించింది. సిట్ అపుడే విచారణను ప్రారంభించింది. ఈ అంశాన్నే సుప్రీం కోర్టులో కూడా ఏపీ ప్రభుత్వం ప్రస్తావించనున్నట్లు తెలుస్తోంది. తాము సమగ్రమైన దర్యాప్తు జరిపిస్తునందున వేరే దర్యాప్తు అవసరం లేదని చెప్పనుంది. అయితే వైవీ సుబ్బారెడ్డి దాఖలు చేసిన పిటిషన్ లో రెండు నెలల క్రితం లడ్డూలో కల్తీ నెయ్యి కలసింది అన్నది తేలితే దానిని ఆలస్యంగా బయటపెట్టడం వెనక రాజకీయ దురుద్దేశ్యాలు ఉన్నాయని అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే సిట్ తో వాస్తవాలు బయటకు రావని అంటున్నారు. ఇలా ఈ కేసు విషయంలో పలు పిటిషన్లు దాఖలు కావడం శ్రీవారి ప్రపంచ దేవుడు కావడం కోట్లాది మంది భక్తుల మనోభావాలు ఇందులో ముడిపడి ఉండడంతో సుప్రీంకోర్టు ఏ రకమైన తీర్పు ఇస్తుంది అన్నది చర్చగా ఉంది.

# ఎన్నికల వేళ పెరోల్‌పై రేపిస్ట్ బాబా?... తెరపైకి కొత్త చర్చ!!



**న్యూఢిల్లీ–నవభూమి:** ఇద్దరు మహిళా శిష్యురాళ్లపై అత్యాచారం కేసులో హర్యానాలోని డేరా సచ్చా సౌధా ఆశ్రమం అధిపతిగా ఉన్న గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ జైలు శిక్ష అనుభవిస్తున్న సంగతి తెలిసిందే. అయితే అనూహ్యంగా వివిధ కారణాలతో ఆయనకు ఇప్పటికే పదిసార్లు పెరోల్ లభించిందని అంటున్నారు. దీనిపై ఇప్పటికే తీవ్ర విమర్శలు ఉన్నాయి. అయితే తాజాగా పదకొండోసారి కూడా తనకు పెరోల్ కావాలని ఆయన దరఖాస్తు పెట్టుకున్నాడు. దీంతో ఈ విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. హర్యానా ఎన్నికల వేళ ఇతడి పెరోల్ రిక్వస్ట్ వ్యవహారం కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నికలకు ముందే రామ్ రహీమ్ సింగ్ జైలు నుంచి బయటకు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. అవును... అక్టోబరు 5న హర్యానా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో డేరా సచ్చా సౌధా ఆశ్రమం అధిపతిగా ఉన్న గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ పెరోల్ కు అభ్యర్థించడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. అయితే తన శిష్యులు, అనుచర బృందం ఇతరాత్రా మార్గాల్లోకి వెళ్లిపోకుండా ఇలా రామ్ రహీమ్ పెరోల్ పై పదె పదే బయటకు వస్తున్నారని అంటున్నారు. అయితే సరిగ్గా ఎన్నికలకు ముందు రావడంపై మాత్రం ఈసారి బలమైన చర్చ జరుగుతుంది. ఇతడు ఇప్పటికే 10సార్లు పెరోల్ పై వచ్చిన సందర్భాలు గమనిస్తె అవన్నీ ఎన్నికలు.. లేదా, రాజకీయ కారణాల నేపథ్యంలోనే ఉన్నట్లు కనిపిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా 10 సార్లు పెరోల్ పై బయటకు వచ్చిన 10 సార్లు కలిపితే ఇతడు సుమారు 8 నెలల పాటు బయటే ఉన్నాడని అంటున్నారు. అయితే ఈ సారి అసెంబ్లీ ఎన్నికలకు ముందు వస్తుండటంతో వాటిని ప్రభావితం చేసేందుకే ఇలా బయటకు వస్తున్నాడా అనే చర్చ నెలకొంది. కాగా... హర్యానాలో బీజేపీ కాంగ్రెస్ మధ్య హెూరాహెూరీ పోరు సాగుతున్న వేళ గుర్మీత్ పెరోల్ లో బయటకు రానున్నారనే విషయం ఏమేరకు ప్రభావం చూపిస్తుందో అనేది ఆసక్తిగా మారింది.

# సంచలనం: ఛార్జీలు విధిస్తే.. వదిలేయటానికి సిద్ధమనట

**న్యూఢిల్లీ–నవభూమి:** గతంలో చేతిలో ఉండే క్యాష్‌తో కొనుగోలు చేసే పరిస్థితి. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. చేతిలో క్యాష్ అంతగా లేని పరిస్థితి. చెల్లింపుల కోసం ఆన్ లైన్ ను ఆశ్రయిస్తున్న పరిస్థితి. ఇక.. చిన్న చిన్న మొత్తాల్ని సైతం ఆన్ లైన్ వేదికగా చేసుకొని వాడుతున్న పరిస్థితి. ఇంతలా వాడుతున్న యూపీఐ మీద ఛార్జీలు విధిస్తే.. స్పందన ఎలా ఉంటుంది? వారెలా రియాక్టు అవుతారన్న దానికి నిదర్శనంగా ఒక సర్వేను నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వారి నుంచి వచ్చిన ఫలితం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.సర్వేలో పాల్గొన్న వారిలో 75 శాతం మంది తమ అభిప్రాయాల్ని వెల్లడించేందుకు సిద్ధమయ్యారు. వారిలో కేవలం 22 శాతం మందే ఫీజు చెల్లించేందుకు సుముఖత వ్యక్తమైంది. సర్వే





ప్రకారం 38 శాతం మంది యూజర్లు తమ చెల్లింపుల్లో 50 శాతం లావాదేవీలకు డెబిట్.. క్రెడిట్ లేదంటే ఇతర డిజిటల్ విధానాలు కాకుండా యూపీఐనే ఉపయోగిస్తున్నట్లు తేలింది. జులై రెండో వారం నుంచి సెప్టెంబరు మూడో వారం మధ్య నిర్వహించిన సర్వేలోని ప్రశ్నలకు 42వేల మంది సమాధానాలు ఇచ్చారు. మొత్తం 308 జిల్లాల్లో ఈ సర్వే జరిగింది. యూపీఐ లావాదేవీలపై ఛార్జీల అంశానికి పదిహేనువేలకు పైనే సమాధానాలు వచ్చినట్లుగా పేర్కొన్నారు. వీరిలో అత్యధికులు ఛార్జీలకు సుముఖంగా లేరు. అంతేకాదు.. ఛార్జీల్ని విధించటమే లక్ష్యమైతే.. యూపీఐ చెల్లింపుల్ని విడిచిపెట్టేందుకు సిద్ధంగా ఉండటం గమనార్హం. 2023–24లో యూపీఐ లావాదేవీలు 57 శాతం పెరిగాయి. మొత్తం చెల్లింపులు తొలిసారి 100 బిలియన్లు దాటి 131 బిలియన్లకు చేరుకున్నట్లుగా వెల్లడించారు. ఈ చెల్లింపుల మొత్తాన్ని రూపాయిల్లో చూస్తే రూ.199.89 లక్షల కోట్లుగా పేర్కొన్నారు.

## హిజ్బొల్లా మరో టాప్ కమాండర్ నబిల్ కౌక్ హతం.. ప్రకటించిన ఇజ్రాయెల్ సైన్యం..!



**న్యూఢిల్లీ–నవభూమి:** పశ్చిమాసియాలో భీకర యుద్ధం కొనసాగుతున్నది. మొన్నటి వరకు గాజాపై బాంబుల వర్షం కురిపించిన ఇజ్రాయెల్ తాజాగా.. లెబనాన్‌పై భీకర దాడులకు పాల్పడుతున్నది. ఎ ి ా జ ొ ్ల ల ా ్ల న ం అంతమొందించేందుకు ఇజ్రాయెల్ దళాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలో లెబనాన్‌లో విధ్వంసం సృష్టిస్తున్నది. ఇప్పటికే ఆ దేశానికి చెందిన పౌరులు వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది గాయపడ్డారు. దాడుల్లో ఇప్పటికే హెజ్బొల్లా అధినేత నస్రల్లాను ఇజ్రాయెల్ హతమార్చింది.అలాగే ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ జనరల్ అబ్బాస్ నిల్ఫోరూషన్ సైతం ప్రాణాలు కోల్పోయాడు. నస్రల్లా మరణంతో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని సురక్షిత ప్రాంతానికి తరలించారు. తాజాగా ఇజ్రాయెల్ మరో కీలక విజయం సాధించింది. హిజ్బొల్లా కమాండ్ నబిల్ కౌక్‌ను హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం ఆదివారం ప్రకటించింది. నబిల్ కౌక్ మరణాన్ని హిజ్బొల్లా ధ్రువీకరించనప్పటికీ.. మద్దతుదారులు సోషల్ మీడియా వేదికగా సంతాప సందేశాలను పోస్ట్ చేస్తున్నారు. శుక్రవారం ఇజ్రాయెల్ జరిపిన భారీ దాడిలో నస్రల్లా ప్రాణాలు కోల్పోయిన మరునాడే నబిల్ కౌక్‌ను సైన్యం హతమార్చింది. నబిల్ ప్రస్తుతం హిజ్బొల్లా సెంట్రల్ కౌన్సిల్ డిప్యూటీ చీఫ్‌గా పని చేస్తున్నట్లు సమాచారం.


## ఇజ్రాయెల్ దాడులు.. ఇరాన్ కీలక నిర్ణయం..



**బీరుట్–నవభూమి:** దాడులు, ప్రతి దాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతున్నది. హెజ్బొల్లా అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ చేస్తున్న దాడులు లెబనాన్‌లో విధ్వంసం సృష్టిస్తున్నాయి. నెతన్యాహూ సైన్యం దాడుల్లో హెజ్బొల్లా అధినేత నస్రల్లాను హతమార్చి కోలుకోలేని దెబ్బకొట్టింది. మరోవైపు లక్ష్యం నెరవేరేవరకు దాడులు ఆపేది లేదని ఇజ్రాయెల్ ప్రధాని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకున్నది. నస్రల్లా మృతి, లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడులపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి సమావేశం కావాలని కోరింది. దీంతో భద్రతా మండలిలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

కాగా, ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ జనరల్ అబ్బాస్ నిల్ఫోరూషన్ కూడా మరణించారు. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన ఇరాన్ తమ దేశ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని సురక్షిత ప్రాంతానికి తరలించింది. అయితే నస్రల్లా మరణం లెబనాన్‌కు పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తున్నారు.లెబనాన్–ఇజ్రాయెల్ మధ్య ప్రస్తుతం జరుగుతున్న సంఘర్షణలో హసన్ నస్రల్లా కీలక పాత్ర పోషించాడు. ముఖ్యంగా సిరియన్ అంతర్యుద్ధంలో హెజ్బొల్లా తరఫున పోరాటం జరిపి అధ్యక్షుడు బషర్ అస్సద్ స్థానాన్ని బలీయం చేయడానికి సహాయం చేశాడు. ఇరాన్‌తో పాటు హమాస్ వంటి సంస్థల నేతలతో మంచి సంబంధాలు ఏర్పాటు చేసుకుని హెజ్బొల్లాను ఇజ్రాయెల్‌కు ప్రధాన ప్రత్యర్థిగా తయారు చేశాడు. బీరుట్‌లోని పేద కుటుంబంలో 1960లో జన్మించిన నస్రల్లా 16 ఏండ్లకే షియా రాజకీయ, పారా మిలటరీ గ్రూప్‌లో చేరారు. ఆ తర్వాత హెజ్బొల్లా తీవ్రవాద సంస్థలో కీలక పాత్ర పోషించారు. 1992లో అప్పటి హెజ్బొల్లా అధ్యక్షుడి హత్య తర్వాత ఆ స్థానాన్ని చేజిక్కించుకున్నాడు. 34 రోజుల పాటు ఇజ్రాయెల్‌తో జరిగిన ఘర్షణ తర్వాత ఆ దేశాన్ని అడ్డుకోవడంలో సఫలీకృతుడు కావడంతో అరబ్ దేశాల్లోనూ అతడి పరపతి మరింత పెరిగింది. 2011లో సిరియాతో జరిగిన అంతర్యుద్ధంలో హెజ్బొల్లా దళాలు బషర్ అల్–అసద్ దళాలతో చేతులు కలిపాయి. ఈ చర్య అరబ్ దేశాల్లో అతడి కీర్తిని తగ్గించినప్పటికీ, ఇరాన్‌తో మాత్రం సంబంధాలు పటిష్టం చేశాయి.

## సునీతా విలియమ్స్‌ను భూమిపైకి తీసుకువచ్చేందుకు నాసా రెస్క్యూ మిషన్



**న్యూఢిల్లీ–నవభూమి:** భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, బారీ విల్మోర్ ఇంటర్నేషన్ స్పేస్ స్టేషన్‌లో చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. వారిని సురక్షితంగా భూమిపై తీసుకువచ్చేందుకు నాసా మిషన్ చేపట్టనున్నది. జూన్‌లో బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ స్పేస్‌షిప్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లారు. సాంకేతిక సమస్యల కారణంగా ఇద్దరూ అక్కడే ఉండాల్సిపోవాల్సి వచ్చింది. స్పేస్‌ఎక్స్ క్రూ–9 మిషన్ మరికొద్ది గంటల్లో ప్రయోగం చేపట్టనున్నది. ఫ్లోరిడాలోని కేప్ కెనావెరల్ స్పేస్ ఫోర్స్‌స్టేషన్ నుంచి మధ్యాహ్నం స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1.17 (భారత్ సమయం 10.47) గంటలకు నింగిలోకి దూసుకెళ్లనున్నది. క్రూ మిషన్ కమాండర్‌గా నాసా నిక్ హేగ్, రష్యా రాస్కోస్మోస్ మిషన్ స్పెషలిస్ట్ అలెగ్జాండర్ గోర్బునోవ్ ఉన్నారు. అన్నీ అనుకున్న విధంగా సాగితే 29న సాయంత్రం 5.30 గంటలకు (సోమవారం ఉదయం 3గంటలకు) క్రూ మిషన్‌ని ఐఎస్–ఎస్‌తో డాక్ చేయనున్నారు. సాధారణంగా స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ క్యాప్సూల్స్ నలుగురు వ్యోమగాములను ఐఎస్ఎస్‌కి తీసుకెళ్తుంటాయి. వచ్చే సమయంలో సునీతా విలియమ్స్, బారీ విల్మోర్‌ని తిరిగి తీసుకువచ్చేందుకు రెండు సీట్స్‌ని ఖాళీగా ఉంచారు.

# హీరో నాని ఆ సినిమా ఎందుకు మిస్ అయ్యాడో తెలుసా?



అష్టచెమ్మా చిత్రంతో హీరోగా పరిచయమైన నాని ఆ తరువాత పిల్లజమీందార్, కృష్ణగాడి వీర ప్రేమకథ, అలా మొదలైంది, ఈగ, ఎవడే సుబ్రమణ్యం, భలే భలే మగాడివోయ్, ఎంసీఎ, నిన్నుకోరి, జెర్సీ, శ్యామ్ సింగరాయ్, దసరా, సరిపోదా శనివారం వంటి విజయవంతమైన చిత్రాల్లో హీరోగా నటించాడు. అయితే అతి తక్కువ కాలంలోనే క్రేజీ హీరోగా మారిన నాని ఎప్పుడూ వరుస సినిమాలు చేస్తుంటాడు.పక్కింటి కుర్రాడి పాత్రలో నటిస్తూ అయితే నేచురల్‌స్టార్‌గా నటిస్తున్న నానికి ఈ మధ్య మాస్‌హీరోగా ఎదగాలనే కోరికతో మాస్ సినిమాలు ఒప్పుకుంటున్నాడు. నాని నటించిన వీ, శ్యామ్ సింగరాయ్, దసరా, సరిపోదా శనివారం ఈ కోవలోకి వస్తాయి. అయితే నానిని మాస్ సినిమాలు సరైన ఫలితాలు ఇవ్వకకోయినా ఆయన మాత్రం ఆ బాట విడవటం లేదు. ఈ జాబితాలోనే బలగం దర్శకుడు వేణు ఎలండ చెప్పిన ఓ మంచి కథను నాని ఒప్పుకోలేదని సమాచారం.సెన్సిటివ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనరకు ఓ విభిన్నమైన కాన్సెప్ట్‌ను జోడించి వేణు చెప్పిన కథలు మాస్ అంశాలు లేవని నాని ఆ సినిమా చేయడం లేదట. అయితే ఇదే సమయంలో దసరా దర్శకుడు చెప్పిన మరో మాస్ కథకు ఈ కథానాయకుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. దీంతో పాటు శైలేష్ కొలను దర్శకత్వంలో హిట్–3లో అర్జున్ సర్కార్ మరో మాస్ అండ్ సస్పెన్స్ థ్రిల్లర్‌లో కూడా నాని నటిస్తున్నాడు.






# ఆ హీరోతో జాన్వీ ఇంటిమేట్ సీన్సా?

అతిలోక సుందరి శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ డెబ్యూ సినిమాలోనే రొమాంటిక్ పెర్మార్మెన్స్ తో అదర గొట్టింది. ధడక్ లో ఇషాన్ కట్టర్ తో కెమిస్ట్రీ బాగానే వర్కౌట్ చేసింది. ఆ తర్వాత మళ్లీ అమ్మడు ఆ ఛాన్స్ తీసుకోలేదు. స్టోరీలో పాత్రలు డిమాండ్ చేయకపోవడంతో జాన్వీ కి ఆ ఛాన్స్ రాలేదు. ధడక్ తర్వాత చాలా సినిమాల్లో నటించింది. కానీ వేటిలోనే హీరోలతో సన్నిహితంగా ఉండే సన్నివేశాల్లో కనిపించలేదు. ? తాజాగా రిలీజ్ అయిన దేవర%-% లో మాత్రం స్కిన్ షోతో అలరించింది. అంతకుమించి తారక్ తో క్లోజ్ సన్నివేశాలం టూ ఏవీ లేవు. అయితే అమ్మడిప్పుడు మళ్లీ బవాల్ నటుడు వరుణ్ ధావన్ తో కలిసి సన్నీ సంస్కారీకి తులసి కుమారీ అనే సినిమాలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. శశాంక్ కైతాన్ ఈ చిత్రాన్ని తెరకెక్కి స్తున్నాడు. స్వచ్ఛమైన లవ్ స్టోరీ నేపథ్యంలో రూపొందిస్తున్నాడు. ధడక్ తర్వాత జాన్వీ నటిస్తోన్న లవ్ స్టోరీ కూడా ఇదే. ! సన్ని అనే యువకుడు తన ప్రియురాలి ప్రేమను పొందడం కోసం చేసిన ప్రయత్నాలే ఈ సినిమా. ఇందులో తులసి పాత్రలో జాన్వీ కనిపిస్తుంది. అయితే ఇందులో అమ్మడు వరుణ్ ధావన్ తో చాలా రొమాంటిక్ సన్నివేశాలు చేస్తుందిట. లిప్ లాక్ సన్నివేశాలు..ఇంటిమేట్ బెడ్ రూమ్ సన్నివేశాలు సైతం డిమాండ్ చేయడంతో జాన్వీ ముందుకెళ్తుందిట. ప్రేమలో ఘడతను హృద్యంగా చిత్రీకరించాలంటే? అలాంటి సన్నివేశాల్లో హీరో–హీరోయిన్లు నటించాల్సి రావడంతో? జాన్వీ నో చెప్పకుండా ముందుకెళ్తుందిట. ఇటీవలే ఈ సినిమా మొదటి షెడ్యూల్ పూర్తయింది. మూడవ షెడ్యూల్ లో ఈ ఇంటిమేట్ సన్నివేశాలు చిత్రీకరిస్తారని బాలీవుడ్ లో వార్తలొస్తున్నాయి. వీటిని ఆహ్లాదకరమైన పచ్చని వాతావరణంలో చిత్రీకరిం చనున్నారుట. ఇంటిమేట్ సీన్లు కావడంతో కేవలం దర్శకుడు, కెమెరా మెన్, మరో ఇద్దరు అసిస్టెంట్లు మినహా ఇంకెవ్వరూ లేకుండా ఈ సన్నివేశాల షూట్ ప్లాన్ చేస్తున్నారుట.

# 'హరిహర వీరమల్లు' కోసం పాట పాడబోతున్న పవన్ కళ్యాణ్.?



ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం మళ్లీ మొదలైన విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం విజయవాడలో శరవేగంగా జరుపుకుంటుంది. అలాగే మూవీని 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురా బోతున్నట్లు ప్రకటించారు. ఇదిలా వుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.

ఈ మూవీలో పవన్ కళ్యాణ్ ఒక పాట పాడినట్లు తెలుస్తుంది. రీసెంట్‌గా ఈ పాటకు సంబంధించిన షూటింగ్‌ను కూడా కంప్లీట్ చేసుకున్నట్లు సమాచారం. అయితే ఈ పాటను దీపావళి కానుకగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. కాగా.. దీనిపై ప్రకటన రావాల్సి ఉంది. గతంలో పవన్ కళ్యాణ్ ఖుషి, తమ్ముడు, జానీ, గుడుంబా శంకర్, పంజా, అత్తారింటికి దారేది, అజ్ఞాతవాసి వంటి సినిమాల్లో పాట పాడి అలరించారు. అయితే హరిహర వీరమల్లు సినిమా కోసం కూడా పాట పాడుతుండడంతో ఫ్యాన్స్ పండగా చేసుకుంటున్నారు.దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# విశ్వక్‌సేన్ వరుస సినిమాలు ఒప్పుకోవడానికి ఇదే రీజన్!



తెలుగు సినీ పరిశ్రమలో ఎటు వంటి నేపథ్యం లేకుండా దూసుకొచ్చిన యువ క్రేజీ కథానాయకుల్లో విశ్వక్‌సేన్ ఒకరు. ఫలక్‌నామా దాస్, ఈ నగరానికి ఏమైంది, హిట్ చిత్రాలతో కుర్రకారులో మంచి ఇమేజ్‌ను పెంచుకున్నాడు ఈ అగ్రెసివ్ హీరో. తన ప్రతి చిత్రం ప్రమోషన్స్ టైమ్‌లో ఏదో ఒక మ్యాజిక్ చేసి సినిమాకు మంచి బజ్‌ను తెచ్చిపెట్టుకోవడం ఈ హీరోలో వున్న మరో ప్రత్యేకత.ఇటీవల సరైన కమర్షియల్ హిట్ లేక సతమతమవుతున్నాడు విశ్వక్. అయినా కూడా విశ్వక్‌సేన్ మార్కెట్‌కు వచ్చిన ఢోకా ఏమీ లేదు. ఆల్‌మోస్ట్ తన పారితోషికాన్ని డబుల్ చేసి మరి నిర్మాతల దగ్గర వసూలు చేస్తున్నాడు. అంతేకాదు ఇప్పుడున్న పాపులారిటీని, క్రేజ్‌ను క్యాష్ చేసుకునే పనిలో వున్నాడు విశ్వక్, ప్రస్తుతం ఈ యువ హీరో మెకానిక్ రాకీ అనే చిత్రంతో పాటు లైలా అనే సినిమాను చేస్తున్నాడు. ఈ చిత్రాలతో పాటు మరో మూడు సినిమాలు వరుసగా అంగీకరించాడు. అంతేకాదు ఈ సినిమాలన్నీ వచ్చే సంవత్సర పూర్తయ్యే లోపు పూర్తిచేసి విడుదల చేయాలని నిర్ణయించుకున్నాడు. అయితే ఇదంతా విశ్వక్ తన బ్యాంక్ బ్యాలెన్స్ పెంచుకునే ప్రణాళిక అని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. సక్సెస్, పాపులారిటీ వున్నప్పుడు నాలుగు రాళ్లు వెనకేసుకోవాలనేది విశ్వక్ ప్లాన్. ఎందుకంటే వన్స్ చరిష్మా, సక్సెస్ లేకపోతే సినీ పరిశ్రమలో పట్టించుకునే నాథుడే వుండడు. సో ఏది ఏమైనా విశ్వక్‌ది తెలివైన నిర్ణయమే అంటున్నారు సినీ వర్గాలు.

# సత్యదేవ్‌కు సపోర్ట్‌గా నాని.. జీబ్రా టీజర్ టైం చెప్పేశారు



బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడు సత్యదేవ్ . హిట్టు, ఫ్లాపుతో సంబంధం లేకుండా కథా బలమున్న సినిమాలను చేసే ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న తాజా చిత్రం జీబ్రా ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ మూవీ టీజర్ అప్‌డేట్ అందించారు. జీబ్రా టీజర్‌ను నాని లాంచ్ చేయబోతున్నాడు.జీబ్రా ప్రపంచంలోకి తీసుకెళ్లేందుకు రేపు ఉదయం 11 : 34 గంటలకు నాని చేతుల మీదుగా జీబ్రా టీజర్ ఉండబోతున్నట్టు తెలియజేశారు. ఈ మూవీని అక్టోబర్ 31న తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. యాక్షన్ క్రైమ్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రంలో సత్యదేవ్‌కు జోడీగా ప్రియా భవానీ శంకర్ నటిస్తుంది.పుష్ప ఫేం ధనంజయ (జాలిరెడ్డి) కీలకపాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని ఓల్డ్ టౌన్ పిక్చర్స్, పద్మ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, బాలసుందరం, దినేష్ సుందరం సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. హీరోగానే కాకుండా ఇతర కీలక పాత్రల్లో కూడా నటిస్తోన్న సత్యదేవ్ ప్రస్తుతం మూడు సినిమాల్లో నటిస్తున్నాడు.

# డ్రా దిశగా కాన్పూర్ టెస్టు.. భారత్‌కు ఎదురుదెబ్బ తగిలినట్టే?



**కాన్పూర్–నవభూమి:** వరుసగా రెండో రోజు ఆట సాగలేదు. తొలి రోజు మూడో సెషన్‌లో మొదలైన వాన.. మరుసటి రోజు కూడా కొనసాగడం చూశాం. దాంతో, ఇరుజట్ల ఆటగాళ్లు డ్రెస్సింగ్ రూమ్‌కే పరిమితం అయ్యారు. ఇక మూడో రోజు వర్షం పడలేదు. అయినా సరే ఒక్క బంతి కూడా పడలేదు. ఔట్‌ఫీల్డ్ తడిగానే ఉండడం, మైదానంలో పలు చోట్ల నీళ్లు నిలవడంతో మ్యాచ్ రిఫరీ ఆటను రద్దు చేశారు. దాంతో, భారత్, బంగ్లాదేశ్ క్రికెటర్లు అసహనం వ్యక్తం చేశారు.

నిరుడు వన్డే వరల్డ్ కప్ సమయంలో వాన పడినా గంటలోపే ఆట సాగిన దృశ్యాలు చూశాం. కానీ.. కాన్పూర్ స్టేడియంలో ఆ పరిస్థితి కనిపించలేదు. మూడో రోజు చినకు పడకున్నా సరే నిర్వాహకులు ఔట్‌ఫీల్డ్‌ను సిద్ధం చేయలేకపోయారు. దాంతో, ఉత్తరప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ వైఫల్యంపై అభిమానులు మండిపడుతున్నారు. రెండు రోజుల ఆట ఉన్నందున కాన్పూర్ టెస్టు డ్రాగా ముగిసే అవకాశముంది.

# 'అన్‌క్యాప్డ్ ప్లేయర్'గా ధోనీ.. జీతంలో భారీ కోత..?



**న్యూఢిల్లీ–నవభూమి:** ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో మహేంద్ర సింగ్ ధోనీ కి ఉన్న క్రేజ్ తెలిసిందే. సారథిగా చెన్నై సూపర్ కింగ్స్‌ను ఐదుసార్లు విజేతగా నిలిపిన మహీ భాయ్ 17వ సీజన్‌లో పగ్గాలు వదిలేశాడు. దాంతో, 2025 ఎడిషన్ ధోనీకి ఆఖరి ఐపీఎల్ అనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే.. ఈసారి కెప్టెన్ 'అన్‌క్యాప్డ్ ప్లేయర్'గా ఆడే అవకాశం ఉంది. అదే జరిగితే ధోనీ జీతంలో భారీ కోత పడనుంది. ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ తీసుకొచ్చిన నిబంధనలే అందుకు కారణమని తెలుస్తోంది.

పదిహేడో సీజన్‌లో ధోనీకి చెన్నై సూపర్ కింగ్స్ రూ. 12 కోట్లు ముట్టజెప్పింది. కానీ, ఇప్పుడు ధోనీ అన్‌క్యాప్డ్‌గా బరిలోకి దిగనున్నాడు. అదే జరిగితే.. 18వ సీజన్‌లో అతడి ఆదాయంలో రూ. 8 కోట్లు కోత పడనుంది. అన్‌క్యాప్ట్ ప్లేయర్ ఎవరైనా సరే వాళ్లకు రూ. 4 కోట్లు మాత్రమే ఇవ్వాలని ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ స్పష్టం చేసింది.



# ఫ్రాంచైజీలకు డెడ్‌లైన్.. అక్టోబర్ 31లోపు జాబితా ఇస్తేనే?



**న్యూఢిల్లీ–నవభూమి:** ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో రిటెన్షన్ విధానంపై ఉత్కంఠ వీడడంతో ఫ్రాంచైజీలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. 17వ సీజన్‌లో నలుగురినే అట్టిపెట్టుకునేందుకు అనుమతిచ్చిన ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఇప్పుడు .. ఈసారి ఐదుగురికి అనుమతిచ్చింది. దాంతో, పది ఫ్రాంచైజీలు రిటెన్షన్ జాబితా తయారీకి సిద్ధమవుతున్నాయి. ఎవరిని అట్టిపెట్టుకోవాలి? ఎవరెవరిని వదిలించుకోవాలి? అనే విషయంపై ఇప్పటికే ఓ అంచనాతో ఉన్న యాజమాన్యాలు ఇప్పుడు ఈ ప్రక్రియను వేగవంతం చేశాయి.ఎందుకంటే.. నవంబర్‌లో మెగా వేలం నిర్వహిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. అందుకని ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఫ్రాంచైజీలకు రిటెన్షన్ లిస్ట్ ఇవ్వడానికి గడువు విధించింది. అక్టోబర్ 31 తేదీ సాయంత్రం 5 గంటల లోపు అట్టిపెట్టుకుంటున్న ఆటగాళ్ల జాబితాను తమకు సమర్పించాలని ఫ్రాంచైజీల యజమానులను ఆదేశించింది. దాంతో, నిర్ణీత సమయంలోపు లిస్ట్ పంపేందుకు పది జట్లు సిద్ధమవుతున్నాయి.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**